



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 18 నవంబర్ 2025

పేజీలు 15



# పుట్టపర్తి వైభవం

## ఖండాంతరఖ్యాతికి చిహ్నం..

నాలుగు శతాబ్దాల క్రితం 10 పూరి గుడిసెలతో ఉన్న ఓ కుగ్రామం. నేడు బహుళ అంతస్తులకు కేంద్ర బిందువైంది. ఒకప్పుడు రోడ్డు పక్కన కర్ణాటకలోని బాగేపల్లి నుంచి వచ్చే ఆర్టీసీ బస్సు కోసం గంటల తరబడి వేచి చూసిన జనం.. నేడు కేవలం గంటల వ్యవధిలోని ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా విమానంలో చేరుకునేలా ఏర్పాటైన విమానాశ్రయాన్ని చూస్తున్నారు.

2



ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన సాయి బోధనలు

- కుగ్రామం నుంచి జిల్లా కేంద్రంగా ఎదిగిన పుట్టపర్తి
- సత్యసాయి శత జయంతోత్సవాలను పురస్కరించుకొని...

"నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక కథనం

శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్

ప్రభుత్వం చేస్తున్న మంచిని

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రతి ఇంటికి ఒక్కరు ప్రచారకర్తగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత ఐదేళ్ల వైకాపా విధ్వంస కర పాలనలో రాష్ట్రం చాలా వెనుకబడి పోయిందన్నారు. చంద్రబాబు నిరంతర శ్రమ. కృషితో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పట్టా లెక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ హామీలను ఏడాదిన్నరలోనే అమలు చేశామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో చేపట్టడం ఓ రికార్డు అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి యజ్ఞాన్ని జీర్ణించుకోలేని జగన్ అండ్ కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగిస్తోందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ బాబులపై అసత్య ఆరోపణలు, నిందలు వేస్తూ ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చేం దుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి పెట్టని కోటగా ఉన్న సత్యసాయి జిల్లాలో హిందూపురం నియోజకవర్గంలో

మిగతా 2లో



లేపాక్షి ఆలయంలో

# ప్రత్యేక పూజలు..

### చివరి కార్తీక సోమవారం కావడంతో భారీగా తరలివచ్చిన జనం...

**మహిళలకు పసుపు కుంకుమ, చీరలు పంపిణీ చేసిన చైర్మన్ రమానందన్...**

**ఎమ్మెల్యే ఆశీస్సులతో మరిన్ని సేవలు చేస్తా....**

**లేపాక్షి మేజర్ న్యూస్ :** కార్తీక సోమవారం చివరి రోజు కావడంతో ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ లేపాక్షి ఆలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయంలోని ఏడు పడగల నాగేంద్రునికి మహా రుద్రాభిషేకం, మంగళ హారతులు కార్యక్రమం నిర్వహించారు.

మిగతా 3లో




సోషియల్ మీడియాలో బాధితురాలి ఆవేదన

- వైద్యులు వైద్య సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం

వైద్యం పేరుతో నిర్లక్ష్యం

పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు



# వైద్యం చేయమంటే ప్రైవేటుకు రెఫర్ చేస్తున్నారు.

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించకుండా నగర శివారులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని సోషల్ మీడియాలో మహిళ పెట్టిన పోస్ట్ తీవ్ర వైరల్ గా మారింది. అసలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆ ప్రైవేటు ఆసుపత్రికి అనుబంధం ఏమిటని ఆమె సూటిగా ప్రశ్నించారు.

**అనంతపురం, మేజర్ న్యూస్**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించమంటే అక్కడి వైద్యులు వైద్య సిబ్బంది తమ ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో తీవ్ర చక్కర్లు కొడుతోంది. కనీసం వైద్య సేవలు అందించడంలో అక్కడి వైద్యులు వైద్య సిబ్బంది. తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆమె చేసిన కామెంట్స్

మిగతా 2లో



## దుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కాలవ ఆదేశాలతో పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి

### దేవాలయ కమిటీ సభ్యులకు రూ. 40000 నగదు అందజేత

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని నాగలాపురం లో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నేడు నెరవేర్చిన ఘనత రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి చేతుల మీదుగా దుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 40000 రూపాయలు దేవరాయ కమిటీ సభ్యులకు సోమవారం పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి అందజేశారు.. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఇస్తామని తెలియజేస్తామని నేడు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశాలతో దేవాలయ కమిటీ సభ్యులుకు నగదు అందజేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలుగు యూత్ మండల అధ్యక్షుడు గోవిందు, మాజీ ఎంపీటీసీ గుండ్లపల్లి వెంకటేష్, దొడగట్ట మాజీ సర్పంచ్ బోయ రామాంజనేయులు, కేసి హనుమంతు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, దేవాలయ కమిటీ సభ్యులు దుర్గప్ప, హులిగప్ప, జంబన్న, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే బాలకృష్ణపై వైకాపా నేతలు ఆవాకులు, చెవాకులు పేలుతున్నారన్నారు. ఈనెల 19వ తేదీన అన్నదాత సుఖీభవ కింద రెండోవిడత ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కణేకల్లు మండల కేంద్రంలో ప్రారంభించినున్నట్లు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో 38,508 మంది రైతులకు రూ.26.95 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే రైతులకు నాణ్యమైన విత్తనం అందజేయడంతో పాటు కనీస మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి , పంట ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతుకు అండగా నిలుస్తోందని ఆయన అన్నారు.

## వైద్యం చేయమంటే ప్రైవేటుకు రెఫర్ చేస్తున్నారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం హాట్ హాట్ గా మారాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి అసలు కారణం ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు.

**సెల్ ఫోన్ చూస్తూ వైద్యులు, స్టేటస్ చూస్తూ వైద్య సిబ్బంది :** సెల్ ఫోన్ చూస్తూ వైద్యులు తమ రోగులకు వైద్య సేవలను అందిస్తున్నారని, స్టేటస్ లను చూస్తూ వైద్య సిబ్బంది తమ విధులు నిర్వహిస్తున్నారని ఇదేమి వ్యవహారం అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ మాటలు వారు చేస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. కనీస బాధ్యతను మరిచి వారికి ఇష్టానుసారమైన విధులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందలి ద్రాక్షగా మారిందంటూ విమర్శిస్తున్నారు. ఆసుపత్రికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా తమ పద్ధతిని మార్చుకోవాలని పెద్ద ఎత్తున ఆమె డిమాండ్ చేశారు.

## కొనకొండ్లలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను పెంపొందించుకునేందుకు తరచూ నిర్వహించే వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, వకృత్వ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని గ్రంథాలయ అధికారి తలారి వన్నూరు స్వామి తెలిపారు. మండలంలోని శాఖ గ్రంథాలయం కొనకొండ్లలో 58వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి వేదికలను అవకాశంగా మలుచుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. గ్రంథాలయ అధికారి తలారి వన్నూరు స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని, అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చదువుకొని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గుర్తు చేశారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు గ్రంథాలయాల వారోత్సవాలు ముగింపు రోజు నవంబర్ 20న శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## పుట్టపర్తి వైభవం... ఖండాంతర ఖ్యాతికి చిహ్నం

▸▸ మొదటి పేజీ తరువాయి

**నాటి గొల్లపల్లి... నేటి పుట్టపర్తి :** పుట్టపర్తి ఆవిర్భావము వెనుక పురాణ కథను స్థానికులు నేటికీ గుర్తు చేసుకుంటుంటారు. కులాలు వర్గాల వారీగా కమ్మవారిపల్లి బ్రాహ్మణపల్లి కర్ణాటక నుంచి వచ్చి చక్రవర్తి నది ఒడ్డున స్త్రీల నివాసం ఏర్పాటు చేసుకున్న ఆ ప్రాంతంలో 10 ఇల్లు మాత్రమే ఉండేవి. గొల్ల సామాజిక వర్గానికి చెందినవారు ఎక్కువగా ఉండడంతో ఆ ప్రాంతానికి గొల్లపల్లి అని పిలుచుకునేవారు. ఆ కుటుంబాల జీవనం కోసం ఎక్కువగా గోవులను పెంచేవారు. ఆవు పాలు ఇవ్వకుండా మురాయిస్తుండడంతో ఆ ఆవుపై యజమాని నిఘా ఉంచాడు. ఓ రోజు మధ్యాహ్నం సమయంలో ఆవు పుట్ట వద్దకు వెళ్లి నిల్చున్నప్పుడు పొదుగు నుంచి పాలు దారాపాతంగా కారుతుండడంతో యజమాని గ్రహించాడు. దీంతో యజమాని బండరాయితో ఆవును కొట్టబోవుగా అది తప్పించుకుంది. అదే సమయంలో పుట్టలోని నుంచి బయటకు వచ్చిన పాముకు బండరాయి తగిలి చనిపోతూ గొల్లపల్లి పుట్టలమయంగా మారుతుందని పాడిపశువులు కనుమరుగవుతాయని శపించిందని కథలు ఇప్పటికీ పెద్దలు చెబుతుంటారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు శాప విమోచనం కోసం పుట్ట ఉన్న ప్రాంతంలో పూజలు నిర్వహించి అక్కడ వేణుగోపాల స్వామి ఆలయాన్ని నిర్మించారని పెద్దలు చెబుతుంటారు. అలా నాటి గొల్లపల్లి కాస్త నేటి పుట్టపర్తిగా రూపాంతరం చెందింది.

**సత్యసాయి ఆవిర్భావంతో మహర్దశ :** నాటి గొల్లపల్లిలో 1926 నవంబర్ 23వ తేదీన పెద్ద వెంకమ్మ రాజు ఈశ్వరమ్మ దంపతులకు జన్మించిన సత్యనారాయణ రాజు. 1940 అక్టోబర్ లో అవతార ప్రకటనతో సత్యసాయిగా మారారు. ఎన్నో అద్భుతాలు ప్రదర్శిస్తూ ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం 1948లో ప్రశాంతి నిలయానికి సత్య సాయి శంకుస్థాపన చేశారు. 1950 నవంబర్ 23 నాటికి ప్రశాంతి నిలయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. అక్కడే పూర్ణచంద్ర ఆడిటోరియం నిర్మించి అన్ని కార్యకలాపాలు అక్కడే నిర్వహించేవారు. సత్యసాయిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండడంతో ఇక్కడ ప్రజల జీవన స్థితిగతులు పూర్తిగా మారిపోయాయి.

**భక్తులకు సౌకర్యాల కల్పన :** పుట్టపర్తి పూర్తిగా ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లింది. దేశ విదేశాల నుంచి భక్తుల తాకిడి భారీగా పెరిగిపోయింది. అందుకు తగ్గట్టు సౌకర్యాల కల్పనలో భాగంగా పుట్టపర్తి గ్రామం పరిధిని విస్తరించింది. దీంతో 1964లో పంచాయితీగా పుట్టపర్తి మారింది. అనంతరం పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మండలాలను కలుపుతూ 1980 నవంబరులో సత్యసాయి తాలూకా ఏర్పాటు చేశారు. సత్యసాయి సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యాభివృద్ధి కోసం 1981లో సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ స్థాపించారు. 1984లో నిర్మాణ పనులు చేపట్టి 1991లో అన్ని రకాల సదుపాయాలతో ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చి వైద్య సౌకర్యాన్ని తీసుకొచ్చారు.

**భక్తాదులకు అనువుగా ప్రయాణ సౌకర్యం:** మారుతున్న కాలానికి అనుగుణంగా 1990లో ఆర్టీసీ బస్టాండు 1991 నవంబర్ లో సత్యసాయి విమానాశ్రయం నవంబర్ లో ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ప్రారంభించారు. 1995 జూలైలో సత్యసాయి తాగునీటి పథకాన్ని ప్రారంభించి దాదాపు 850 గ్రామాలకు మంచినీటి సౌకర్యాలు అందించడం జరుగుతోంది. 1995 జులై నెలలోనే సాయి కుల్వంత్ మంటపాన్ని నిర్మించారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కూడా పుట్టపర్తి పంచాయతీని 1980లో సమితి గాను, 2006 ఆగస్టులో మేజర్ పంచాయతీగా, 2011 ఆగస్టులో నగర పంచాయతీ గాను, 1991 లో పుట్టపర్తి అర్బన్ డెవలప్మెంట్ (పుడా), 2009లో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా రూపాంతరం చెందుతూ వచ్చింది. ఈ క్రమంలోనే 2022లో పుట్టపర్తి సత్యసాయి జిల్లా కేంద్రంగా అవతరించింది.

## బ్యాంకర్లతో కమిషనర్ సమావేశం...

### వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన కమిషనర్ బాలస్వామి..



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి 2.0, స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజి, స్వయం ఉపాధి పథకం వ్యక్తిగత లోన్స్, ముద్ర లోన్స్ ప్రగతి పై మునిసిపల్ కమీషనర్ అధ్యక్షతన స్పెషల్ టౌన్ లెవెల్ బ్యాంకర్స్ సమీక్ష సమావేశం సోమవారం న్యూ కౌన్సిల్ హాల్ అనంతపురం నగరపాలక సంస్థ లో నిర్వహించారు. ఈ సమావేశం లో అనంతపురం నగర పాలక సంస్థ పరిధి లోని కెనరా బ్యాంకు, యనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, ఎడీసీసీ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రిజినల్ ఆఫీస్ వారు, అందరూ బ్యాంకు మేనేజర్ లు సమక్షంలో కమిషనర్ బాలస్వామి వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పీఎం స్వనిది 2.%ా% మొదటి, రెండవ, మూడవ లోన్స్, ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజ్, ఎస్ ఈ పి వ్యక్తిగత లోన్స్, ముద్ర లోన్స్ గురించి కమీషనర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు, బ్రాంచ్ వారిగా పెండింగ్ లోన్స్ ఈ నెల ఆఖరి లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే బ్యాంకు వారిగా పెండింగ్ అప్లికేషన్స్ పై సమీక్ష చేసి ఏదైనా సమస్య ఉంటే సంబందిత రిజినల్ ఆఫీస్ మాట్లాడి పురోగతి పెంచాలన్నారు. కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్ డి ఎం, కెనరా బ్యాంకు, యనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, ఏడి సి సి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రిజినల్ ఆఫీస్, అందరూ బ్యాంకు మేనేజర్ లు ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయం నుండి టి ఈ ఐ బి భవాని, టి ఈ బి ఎల్ వెంకటేష్, కాటమయ్య, సి ఎం ఎం, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు పాల్గొన్నారు.



## కార్యాలయ సిబ్బందితో తహశీల్దార్ సమీక్ష సమావేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, విఎస్ఎస్ లతో సోమవారం తహసిల్దార్ అనిల్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చుక్కల భూములు, మాజీ సైనికు ఉద్యోగుల అసైన్మెంట్, వెబ్ ల్యాండ్ కరెక్షన్, రీ సర్వే మరియు ఇతరాత్ర సమస్యలపై అనేక విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, వీఆర్వోలు, విఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

### డాక్టర్ వెంకటేష్ నాయక్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నవంబర్ 17వ తేదీ నుంచి 30 వరకు ఇంటింటా నిర్వహించనున్న కుష్టు వ్యాధి సర్వే పకడ్బందీగా చేపట్టాలని డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆశాలకు కుష్టి వ్యాధి సర్వేపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, వాలంటీర్ ప్రతిరోజు ఇంటింటిని సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలన్నారు. బాధితులకు కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తులను వైద్యుల వందకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనం, సెమినార్లు నిర్వహణ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శాఖ గ్రంథాలయం నందు కవి సమ్మేళనం, సెమినార్లు కార్యక్రమము నిర్వహించడం జరిగింది. గ్రంథాలయ అధికారి సుజాత మొదటగా గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ విద్యార్థులుచే చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మున్సిపల్ హై స్కూల్ స్కూల్ అసిస్టెంట్ వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రంథాలయ ప్రాముఖ్యత తెలియజేస్తూ అయ్యంకి వెంకటరమణయ్య గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, ఎందరో కృషి ఫలితంగా గ్రంథాలయం స్థాపించబడిందని తెలిపారు. పుస్తకం తల్లివలె లాలిస్తాయి, మిత్రుని వలె ఆదుకుంటాయి, గురువు వలె బోధిస్తాయని తెలుపుతూ, కవిత ద్వారా నీతి పద్యాలు భావాలు తెలిపారు. పుస్తకం విద్యార్థులకు భూషణం లాంటిది చదవడం వలన వారి జీవన విధానం అభివృద్ధి చెందును పుస్తకాలు లేని గది ఎప్పుడు కిటికీలు లేని గుడిసెలు అని చెప్పారు. దేహానికి రిటైర్మెంట్ ఉంది కానీ దేశభక్తికి రిక్రూట్మెంట్ లేదని తెలిపారు. కవితలు ద్వారా చక్కటి భావాలు తెలియజేసి స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సరోజినీ నాయుడు బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బి జ్యోతి మాట్లాడుతూ కత్తి కన్నా కలం గొప్పది, కులము కన్నా గుణం గొప్పదని తెలుపుతూ నిరంతరం పుస్తక పఠనం నింపును నీలో దివ్య మాన సహనం, జ్ఞానం తరిగనిది, కరగనిది సాహితీ సంపద నిధి అన్నారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ ఆదిలక్ష్మి, లైబ్రేరియన్ ఔట్సోర్సింగ్ హేమలత, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు నాలుగో రోజు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం అయినది.

# సాయి నగర్‌లో విషాదం..

## జనరేటర్‌లో మృతదేహం!!

## గుర్తు తెలియని వ్యక్తి మరణం మిస్టరీగా మారింది!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం సాయి నగర్ మొదటి క్రాస్‌లో ఉన్న భారతి హాస్పిటల్ సమీపంలోని మహీంద్రా జనరేటర్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెలుగులోకి రావడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. నవంబర్ 8వ తేదీ రాత్రి 7.52 గంటలకు ఓ అనుమానాస్పద వ్యక్తి జనరేటర్ లోపలికి వెళ్తున్న దృశ్యం అక్కడ అమర్చిన సి.సి కెమెరాల్లో రికార్డ్ అయినట్లు పోలీసులు తెలిపారు. నిన్నటి దినం బయటకు వచ్చిన దుర్వాసనతో 10 గంటల సమయంలో జనరేటర్ నుండి వస్తున్న దుర్వాసనను గమనించిన సాయి నగర్ వి.ఆర్.ఓ. రాజారెడ్డి అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. జనరేటర్ లోపల ఒక మగ వ్యక్తి మరణించి ఉండటాన్ని ధృవీకరించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న అనంతపురం 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమికంగా కరెంట్ షాక్ కారణమై ఉండవచ్చని పోలీసులు అభిప్రాయం మరణ కారణం కరెంట్ షాక్ కావచ్చని ప్రాథమికంగా పోలీసులు భావిస్తున్నారు. అయితే పూర్తిస్థాయి వివరాల కోసం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# జేఎన్టీయూఏ బీ ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో నిర్వహించిన పరీక్షలు బీ.ఫార్మసీ ఒకటవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 23) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఫలితాలు, బీ.ఫార్మసీ ఒకటవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ, బీ.ఫార్మసీ ఒకటవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 23), (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి.శివకుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, అంకారావు మొగిలి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రధించాలని తెలిపారు.

# శ్రీ వీరనాగమ్మ ఆలయంలో అన్నసంతర్పణ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం బస్టాండ్ ప్రక్కన వెలసిన శ్రీ వీరనాగమ్మ అమ్మవారి దేవాలయంలో కార్తీక సోమవారం అమ్మవారికి కురుబ గంగాధర జయమ్మ దంపతుల వారి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు చిక్కన్న, హమాలీ గంగాధర వారి ఫ్యామిలీ మరియు భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక కార్తీక దీపోత్సవం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పట్టణంలోని భక్తమార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి మహిళల సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం గావించి బిల్వపత్రి తో ఆలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మహామంగళ హారతి గావించారు. రాత్రి మేడం వంశస్థుల గరుడ స్తంభ దీపోత్సవం అనంతరం మహిళలు సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహించారు. తదనంతరం స్వామి వారి సంకల్పం, పల్లకి ఊరేగింపు గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్యక్ష, కార్యదర్శులు అరవా శివప్ప, చంచుల నాగప్ప, ధర్మకర్త ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు పొరాళు గోవిందరాజులు, ఉపాధ్యక్షులు సోమా పాండు, పాబ్బితి హనుమంతు, ఏరే ప్రసాద్, ఉపధర్మ కర్త చంచుల వెంకటేశులు, కోశాధి కారి చంచుల వెంకటరమణ, అరవా శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి గురుప్రసాద్, యూత్ కమిటీ, మహిళా కమిటీ సభ్యులు, పద్మశాలి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# కాలువలో గల్లంతైన డాక్టర్ మృతదేహం లభ్యం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ కార్తీక్ రెడ్డి ఆదివారం ఆత్మకూరు మండలం పంపనూరు వద్ద గల కెనాల్ లో సమయం సుమారు 4గంటలప్పుడు ప్రమాదవశాత్తు నీళ్లలో పడి గల్లంతయిన విషయము విధితమే. నిన్నటి నుంచి సమాచారం మేరకు పోలీసు, రెవిన్యూ మరియు ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు సోమవారం సాయంత్రం సుమారు 4గంటల సమయంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి(39) మృతదేహం మూడు కిలోమీటర్ల దూరంలో ఆత్మకూరు పొలం సర్వేనెంబర్ 543 సమీపంలో హంద్రీనీవా కాలువలో మృతదేహం లభ్యమైనది. స్థానికులు మరియు సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని కాలువ నుండి బయటకు తీసి బంధువులకు అప్పగించి బంధువుల సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించడం జరిగినది. మృతుడు డాక్టర్ కార్తీక్ రెడ్డి, బెలుగుప్ప మండలం దుద్దేకుంట గ్రామం చెందినవాడని, భార్య డాక్టర్ శ్రావణ లక్ష్మి, కూతురు ఆముధ్యర రెడ్డి ఉన్నారు.

## మంజునాథ దేవాలయంలో దీపోత్సవం...
## కార్తీక ఆఖరి సోమవారం పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో దీపోత్సవ వేడుకలు మరియు కార్తీకమాసం సందర్భంగా ఆఖరి సోమవారం పురస్కరించుకొని శ్రీ మంజునాథ స్వామి వారికి ఉదయం నుంచి పంచామృతాభిషేకం, విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మంగళహారతి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం దేవాలయం ఆవరణంలో దేవాలయం నందు మహిళా భక్తుల స్వామి వారికి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం దాత శ్రీమతి శ్యామల భాయి (హైదరాబాద్) కుమార్తె శ్రీమతి పూజిత, బర్త్డే సందర్భంగా కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోండి

## - జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల కోసం ధరఖాస్తు చేసువాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఫ్రెష్ రిజిస్ట్రేషన్లు నమోదు నమోదు చేసుకునేందుకు హెచ్‌టిపిపిఎస్. జ్ఞానభూమి2.ఏపిసీఎఫ్ఎస్ఎస్. ఇన్ వెబ్ పోర్టల్ కళాశాల ప్రిన్సిపల్ లాగిన్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ దరఖాస్తుల నమోదు ప్రక్రియ మొత్తం సంబంధిత యూనివర్సిటీ నిర్దిష్ట కోర్సు అకాడమిక్ క్యాలెండర్ ఎంట్రీ చేసిన తేదీ నుండి మూడు నెలలు మాత్రమే ఫ్రెష్ రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మూడు నెలలు దాటిన తర్వాత రిజిస్ట్రేషన్ క్లోజ్ చేయబడుతుందని తెలిపారు. అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, ఆయా కళాశాలలోని ఫీజు రీ ఇంబర్స్ మెంట్ , ఉపకారవేతనముల విభాగములో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తక్షణమే అర్హులైన విద్యార్థుల రెన్యూవల్, ఫ్రెష్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. నిర్ణీత గడువులోపు దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి చేసి, అర్హులైన ఒక్క విద్యార్థి కూడా ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ అందేలా చూడాలని కోరారు.

# ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ నిర్వాహకుడికి మరోసారి షాకాజ్ నోటీసులు జారీ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణంలో గత ఈనెల 30న వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించి. అనధికారికంగా నిల్వచేసిన.రూ. 24 లక్షలు ఎరువులు సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణంపై 6ఏ కేసు నమోదు చేశారు. ఈ కేసులో రూ.24 లక్షలు విలువైన అనాధికార ఎరువులను ఎందుకు ప్రభుత్వానికి అప్పగించకూడదో ..తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మరో సారి ఎన్ఆర్ పర్టిలైజర్స్ నిర్వాహకులకు షాకాజ్ నోటిసులు జారీ చేసినట్లు అనంతపురము ఏడిఏ జీఎం అల్తాఫ్ ఆలీఖాన్ సోమవారం తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు పై 3 రోజుల శిక్షణ తరగతులు - ఎంపీడీవో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ, మొక్కలను పెంచి పచ్చదనం పెంపొదించడంపై ఈనెల 18, 19 మండల పరిషత్ కార్యాలయం, 21న ఆకుతోటపల్లిలో చెత్త సంపద తయారీ కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడివో పి.దివాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో జరిగిన ఈ శిక్షణ తరగతులకు 18న పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు హాజరౌతారని, 19న శిక్షణా తరగతులకు గ్రామ పంచాయతీకి ఇద్దరు చొప్పున వివోఏలు, హెచ్‌హెచ్‌సీ సభ్యులు ఇద్దరు చొప్పున, 21న శిక్షణ తరగతులకు ఆర్‌డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్లు, గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్స్ గార్డ్స్‌కు హాజరౌతారని తెలిపారు. శిక్షణా తరగతులకు నిర్దేశించిన సర్పంచ్‌లు, అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

# లేపాక్షి ఆలయంలో ప్రత్యేక పూజలు...

›› మొదటి పేజీ తరువాయి



ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు వేద పండితులు సునీల్ శర్మ బృందం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు నాగలింగేశ్వరునికి పూజలు నిర్వహించారు లోక మహాన్యాస పారాయణం, పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, 100 రుద్ర పారాయణ ములు, అన్నాభిషేకం, అలంకార సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు, చాలా సంవత్సరాల తర్వాత ఇలాంటి కార్యక్రమం చేపట్టడంతో భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, లేపాక్షి ఆలయంలో వెలిసిన దుర్గాదేవికి భక్తాదులు సమర్పించిన చీరలను వచ్చిన భక్తాదులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వారికి పసుపు కుంకుమతో పాటు చీరలు కూడా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అదేవిధంగా ఆలయ ఈవో నరసింహమూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో మరి నీ సేవా కార్యక్రమాలు చేస్తానని ఆలయ చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు.దీంతోపాటు సోమవారం సాయంత్రం లేపాక్షి ఆలయం పై భాగంలో కార్తీకదీపం వెలిగించడం జరిగింది ఇకపై ప్రతి కార్తీక మాసంలో వచ్చే ప్రతి సోమవారం దీపాన్ని వెలిగిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.

## ఎక్స్‌రే, ఐసీయూ యూనిట్ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణ పరిధి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి, అర్జాస్ ప్లాంట్, అల్ట్రాటెక్ అధికారులు, డాక్టర్లతో కలిసి ఎక్సరే యూనిట్ మరియు ఐసీయూ యూనిట్ కేంద్రాలను రిబ్బన్ని కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రజలు, వైద్య సిబ్బందితో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో బయట మూత్రా శాలలు కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ డేవిడ్, వైద్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వైద్యాధికారులు, కాంట్రాక్టర్లు,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి'కి స్పందన

### విద్యుత్ సమస్యలను వివరించిన 67 మంది వినియోగదారులు

### ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి




**అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఎపిఎస్పిడిసిఎల్ నిర్వహిస్తున్న డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం జరిగింది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 67 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్ మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్ల మార్పు, లో-ఓల్టేజ్ సమస్య. ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ అంశాలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. గతంలో డయల్ యువర్ సిఎండి ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలలో అధిక శాతం సమస్యల్ని ఇప్పటికే పరిష్కరించామన్నారు. సాంకేతికపరమైన అడ్డంకులున్నవి మాత్రమే పెండింగులో వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి రామ్, జె. రమణా దేవి, ఎన్. శోభావాలెంటీనా, కె. ఆదిశేషయ్య, యం. మురళీకుమార్, పి. సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు చక్రపాణి, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, బాస్కర్ రెడ్డి, ప్రసాద్, వెంకట రాజు, విజయన్, తదితరులు పాల్గొన్నారు.







## ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సొమ్ము దోచుకుంటారా?

### దేవరకొండ బ్లాస్టింగ్ ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆపాలి....

### ప్రజాధనాన్ని దోస్తు సొంత నిధులు అని ప్రచారమా..?

### ఎమ్మెల్యే సారు మద్యం, ఇసుక, మట్టి, దోపిడి, ఆపండి....?

### కలెక్టర్ సారు ప్రకృతిని కాపాడండి - మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు, ప్రజాధనాన్ని దోచుకోవడం అంటూ ఎమ్మెల్యే సురేంద్రబాబుపై మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. ఎమ్మెల్యే సురేంద్ర బాబు అక్రమాలపై గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు మాజీ ఎంపీ తలారి రంగయ్య, యాటకల్లు, ఐదుకళ్లు, గ్రామ ప్రజలు వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద ఎత్తులో అవినీతికి ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్పడుతున్నాడని, దేవరకొండ బ్లాస్టింగ్ ఆపి, గ్రామ ప్రజల క్షేమం కోరాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య హితవు పలికారు. దేవరకొండ సర్వేనెంబర్ 185లో దాదాపుగా 292 ఎకరాల విస్తీర్ణం కొండ ఉందని, మైనింగ్ అండ్ జియాలజిస్ట్, రెవెన్యూ, ఫారెస్ట్, పోలీస్, అధికారుల దగ్గర నుండి ఎలాంటి పర్మిషన్లు పొందకుండా బ్లాస్టింగ్ చేయడం ఎమ్మెల్యే దౌర్జన్యం కాదా అని మాజీ ఎంపీ ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేస్తే, మండల అధికారులు తుతు మంత్రంగా వెళ్లి బ్లాస్టింగ్ ఆపారని, జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం అందించడం విడ్డూరంగా ఉందన్నారు. బ్లాస్టింగ్ ఆపేస్తే కొండపై పెద్ద పెద్ద మిషనర్లు ఎందుకుంటాయి అన్నారు. బ్లాస్టింగ్ వల్ల చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురైతున్నారని, ఇదే విషయం బ్లాస్టింగ్ ఆపాలని ప్రజలు డిమాండ్ చేస్తే, ప్రజలపై బీహార్ వ్యక్తులతో దుర్భాషలాడిస్తూ, ఎస్సీ లపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి చుట్టుపక్కల గ్రామ ప్రజలు గొర్రెలను, పశువులను, గొర్రెల కాపరీలు, వన్యప్రాణాలు, ఆ కొండపై ఆధారపడి ప్రజలు జీవన ఉపాధి ఆధారపడ్డారని, కొండపై పురాతన దేవాలయాలు ఉన్నాయన్నారు. చిన్న కాంట్రాక్టర్లైతే చిన్న మిషనరీలతో పని చేస్తారని, ఎస్ ఆర్ సి కంపెనీకి సంబంధించిన కాంట్రాక్టర్లు పెద్దపెద్ద మిషనర్లతో బ్లాస్టింగ్లు చేసి, కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటూ, చుట్టుపక్కల ఉన్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మాజీ ఎంపీ ఆవేదన వ్యక్తపరిచారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఎమ్మెల్యే సురేంద్రబాబు మద్యం, మట్టి, ఇసుక, పురాతన కొండలను బ్లాస్టింగ్ చేసి, కంకర అమ్మి, సొమ్ము చేసుకుంటున్నారని ఎమ్మెల్యే పై మాజీ ఎంపీ విరుసుకు పడ్డారు. ఎవరి మీద రాజకీయ కక్ష లేదని, ప్రజలకు మేలు జరిగితే సంతోషిస్తానన్నారు. నియోజకవర్గ వ్యవసాయంపై ఆధారపడి ఉందని, ఈ ప్రాంతంలో ప్రజలు మూగ జీవాలు మీద ఆధారపడి, జీవన ఉపాధి చేస్తూ జీవించడం ఎమ్మెల్యేకు తెలియదా అంటూ మాజీ ఎంపీ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రజాస్వామ్యంలో ఏమైనా చేయొచ్చా అని ఎమ్మెల్యే సురేంద్రబాబుపై మాజీ ఎంపీ మండిపడ్డారు. కలెక్టర్ సారు దేవరకొండ బ్లాస్టింగ్ ఆపి, ప్రకృతిని, వన్యప్రాణాలను కాపాడాలంటూ, గ్రీవెన్స్ డే లో పెద్ద సంఖ్యలో ప్రజలతో కలిసి ఎమ్మెల్యే సురేంద్రబాబు పై మాజీ ఎంపీ తలారి రంగయ్య ఫిర్యాదు చేశారు. ఇదే విషయం జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ద్వారా దేవరకొండను పరిశీలించాలని ఆదేశాలు ఉన్నాయని మాజీ ఎంపీ పేర్కొన్నారు.





## జేఎన్టీయూలో కార్తీక వన సమర్ధన

### మొక్కలను నాటడంతో పాటు సంరక్షించాలి..

### ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు పిలుపు

### మొక్కల పెంపకం సామాజిక బాధ్యత.. : రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో కార్తీక వన సమర్ధనలో భాగంగా సోమ వారం జేఎన్టీయూఏ ఎన్ఎస్ఎస్ సెల్ అద్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ దగ్గర ఏర్పాటు చేసిన కార్తీక వన సమర్ధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య హాజరై కార్తీక వన సమర్ధన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా ఉపకులపతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ ఆదేశాలకు అనుగుణంగా, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో విజయవంతంగా 2025 అక్టోబర్ 22 నుండి నవంబర్ 20 వరకు కార్తీక వన సమర్ధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, క్యాంపస్ లో ఐదు వేర్వేరు మొక్కల జాతులకు చెందిన దాదాపు 100 మొక్కలను నాటారు. ఈ ప్రచారం పంచవటి సృష్టిని నొక్కి చెప్పింది. అనంతపురం నుండి స్థానిక ఎన్జీవో ల మద్దతుతో నిర్వహించిన పోటీలు, సమూహ చర్చలు, సెమినార్లు వంటి వివిధ కార్యకలాపాలను కలిగి ఉందని తెలిపారు. వెనుక బడిన మన అనంతపురం లాంటి ప్రాంతములో కరువును పూర్తిగా రుపుమాపలంటే వీలైనంత ఎక్కువ చెట్లు పెంచి పచ్చదనాన్ని పెంపొందించినప్పుడే సంపూర్ణంగా వర్షాలు పడతాయని అప్పుడు ఈ ప్రాంతం పూర్తిగా మారుతుందని, దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని, కావున ప్రతి విద్యార్థి ఒక చెట్టును పెంచాలని తెలిపారు. చెట్లను నాటడమే కాకుండా వాటిని జాగ్రత్తగా పర్యవేక్షించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ఈ సందర్బంగా ఆయన ఉన్నతాధికారులు, సిబ్బంది, విద్యార్థులు కార్తీక వన సమర్ధన' కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తీ కనీసం ఒక చెట్టు ను నాటి వాటిని సంరక్షణ చేయాలని, ఖాళీగా ఉన్న ప్రాంతాలలో ఎక్కడైనా సరే మొక్కలు నాటడం వలన అక్కడ ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు. మన రాయలసీమ ప్రాంతంలో కూడా చెట్లు చాలా తక్కువగా ఉన్నాయని వాటిని రూపుమపాలంటే వేరే ఇంకొకటి లేదు చెట్లు నాటడడమే దీనికి మార్గము అని తెలిపారు. చెట్లు పెంపకం వాటి ప్రాముఖ్యత భూమండలానికి ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శారద అద్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం లో విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, హెచ్ ఓడి లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది ఎస్ విఐటి ఇంజినీరింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## సొంత నిధులతో రహదారి నిర్మించుకుంటాం..

### టోల్ గేట్ కు అనుమతి ఇవ్వండి..

### నగర పాలక సంస్థ గ్రీవెన్స్ లో వినూత్న ఫిర్యాదు..

### రెండు దశాబ్దాల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపిన స్థానికులు





### అభివృద్ధి పాట పాడే వైసిపి టిడిపి నాయకులకు సవాల్..

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** తాము అన్ని విధాలుగా పన్నులు చెల్లిస్తున్నాం. అయినా.. తమ కాలనీ పట్ల ఎందుకీ వివక్ష. గత రెండు దశాబ్దాలుగా సరైన రహదారి లేక గుంతల మయమైన రోడ్డులో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. వర్షాకాలంలో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది. 30వ డివిజన్లో విద్యుత్ నగర్ సర్కిల్ నుండి జయమానెమ్మ కళ్యాణ మండపానికి వెళ్లే రహదారి నిర్మించకపోవడం పట్ల ఆ కాలనీ ప్రజలు యువత వినూత్న రీతిలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో సమర్పించిన అర్జీ చర్చనీయాంసంగా మారింది. కాలనీలో స్థానికులు సొంత నిధులతో రహదారి నిర్మించుకుంటాం. అయితే ఆ రహదారి ఖర్చు తిరిగి వచ్చేవరకు టోల్ గేట్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో అవాక్కు అవడం అధికారుల వంతు అయింది. ఏదేమైనాప్పటికీ.. స్థానిక యువకుడు శ్రీకాంత్ ఇచ్చిన అర్జీ ఆ కాలనీ ప్రజలు 20 సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులకు అద్దం పట్టింది. మరి నగరపాలక సంస్థ అధికారులు కానీ.. స్థానిక ప్రజాప్రతినిధులు కానీ.. అభివృద్ధిలో మేము ఘణాపాటి అంటే.. కాదు కాదు మేమే ఘనాపాటి అంటూ మైకుల ముందు పత్రికలలో వాగ్దాటితో చెలరేగిపోయే వైసిపి టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ అర్జీకి ఏమి సమాధానం చెబుతారో..?

# పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

## రైతుల సంక్షేమమే పరమావధి



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూల శివప్రసాద్ అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతుల సంక్షేమమే అజెండాగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు చైర్మన్ శివ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుల శివప్రసాద్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనతో సహా పలు అభివృద్ధి పనులు చేపట్టడంపై సమగ్రంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామని మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని నష్టం లేకుండా సురక్షితంగా ఉంచుకునేందుకు, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ లో ఉన్న గోదాములను ఉచితంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. ?కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తుందని, రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్య అతిథులు మరియు చైర్మన్ స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రేమ్ నాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయ ధూపదీప నైవేద్యాలకు దాతల విరాళం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగారెడ్డిపల్లిలో గల శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలలో నిత్య పూజలకు, ధూపదీప నైవేద్యాలకు సోమ వారం స్థానిక గ్రామా నికి చెందిన దాతలు భయపరెడ్డి, ఎంపీటీసీ మంజునాథ్ సుమారు 45 వేల రూపాయలు విరాళం అందజేశారు. నాగారెడ్డిపల్లిలో గల శివాలయం, ఆంజనే య స్వామి దేవాల యానికి నిత్యం పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని, ప్రత్యేక దినాలలో భక్తులు అధికంగా తరలి రావడం జరుగుతుందని, స్వామివార్లకు నిత్యం ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించడానికి అవసరమైన ఆర్థిక సాయం అందించా లన్న ఆలోచనతో, కమిటీ సభ్యుల ఆమోదంతో భయపరెడ్డి రూ.30 వేలు, తాను 15 వేల రూపాయలు విరా ళంగా అందజేసినట్లు ఎంపీటీసీ మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, శంకర్ రెడ్డి, సోమశేఖర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు స్వాగతం పలికిన అసనాపురం చంటి




**తనకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలు పాల్గొనేందుకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. సందర్భంగా కేంద్రమంత్రికి శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అసనాపురం చంటి పుష్పన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సహకార సొసైటీలో రైతులకు మెరుగైన సేవలందించాలి సీఈవో



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** గ్రామీణ రైతులకు సహకార సొసైటీలో సేవలందించడంలో ప్రథమ స్థానంలో నిలుపుదామని సీఈవో బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యా లయంలో 72వ వారోత్సవాల సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయడం బంగారుపై రుణాలు ఫిక్స్ డిపాజిట్లు సేకరించడంలో అన్ని బ్యాంకుల కంటే సహకార సొసైటీ ముందంజలో ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ సీఈవో సొసైటీ సిబ్బంది సుమశ్రీ, డైరెక్టర్లు లక్ష్మీనాయక్, మల్లారెడ్డి, రైతులు నరసింహులు, పాలగిరి భాష, దండే గంగ శేఖర్, శ్రీరాములు తది తరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

◆ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
◆ ఫ్యామిలీ కేర్ ఆస్పత్రి వైద్యులు



**కదిరి, మేజర్ న్యూస్:** ప్రస్తుతం వర్షాకాలం నడుస్తోందని, దోమల వ్యాపించి కుట్టడం వల్ల డెంగ్యూ, మలేరియా, విష జ్వరాల సైతం ప్రబలే ఆస్కారం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణం లోని కోర్టు రోడ్డు లో ఉన్న ఫ్యామిలీ కేర్ వైద్యులు మహమ్మద్ ముస్తఫా రోగులకు సూచించారు. పట్టణంలోని నిజాంవలి కాలనీలో అబుబకర్ మసీద్ గ్రౌండ్ నందు కిస్మత్ కి ఆర్గనైజింగ్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిజాం వలి కాలనీలోని పేదలు వైద్య శిబిరంలో పాల్గొని చికిత్సలు చేయించు కోవడం జరిగింది. పలువురికి పరీక్షలు చేసిన డాక్టర్ ముస్తఫా జబ్బు తీవ్రత ను, వ్యాధి నివారణ సూచనలు పాటించాలని రోగులకు సలహా ఇచ్చారు. అంతేకాకుండా రాత్రి సమయంలో దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలు దరి చేరవని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రోగులందరికీ ఉచితం గానే మందుల సైతం పంపిణీ చేయడం జరిగింది. కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా చికిత్సలు చేసిన డాక్టర్ ముస్తఫా, ఫ్యామిలీ కేర్ సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఆదివాసి బిర్సా ముండా జయంతి వేడుకలు



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల టీడీపల్లి,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు కె.భూతన్న ఆధ్వర్యంలో ఆదివాసి ముద్దుబిడ్డ, జార?ండ్ డైనమేట్ భగవాన్ బిర్సా ముండా150వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా..బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది.అనంతరం ప్రధానోపాధ్యాయులు కె.భూతన్న మాట్లాడుతూ..బిర్సా ముండా గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భూమికోసం భుక్తి కోసం గిరిజన పుత్రుల బానిస బ్రతుకుల విముక్తి కోసం ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న బ్రిటీష్, మిషనరీ అధికారులను మొత్తం జమీందారీ, భూస్వామి వ్యవస్థలపై తిరుగుబాటు చేయడానికి తన జాతిని చైతన్య పరచి తెల్లదొరలను ఉచకోత కోస్తూ వారిని తరిమి కొట్టిన వెన్ను చూపని గొప్ప వీరుడు భయం ఎరుగని ధీరుడు ఆయన పోరాట స్ఫూర్తి భారతదేశానికే మార్గదర్శకం అని తెలియజేసారు.అనంతరం పాఠశాల విద్యార్థులచే ఆయన జయంతి ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సూర్యప్రకాష్,సి.పి.రవీంద్ర, గవ్వల రామకృష్ణ, కరణం రఘునాథరావు,పరమేశ్వర్, సరిత,చైతన్య,ముబీనా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి పర్యటనపై సమీక్షించిన, మంత్రులు అధికారులు




**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :-** శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా ఈనెల 19వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు సంబంధించి మంత్రులు, అధికారులు సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగానీ సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాష్ట్ర నోడల్ అధికారులు కృష్ణబాబు, వీర పాండ్యన్ తో పాటు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల సమీక్ష చేపట్టారు. ప్రధానమంత్రి రాక సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖలకు చెందిన అధికారులకు దిశ నిర్దేశం చేశారు.

## ఉత్తమ అవార్డు సాధించిన ఉపాధ్యాయులను అభినందించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సోమవారం రాష్ట్ర, జిల్లా అవార్డు గ్రహీత ఉపాధ్యాయులను సత్కరించారు. విద్య, విద్యార్థుల అభివృద్ధికి వారు చేసిన అసాధారణ కృషిని గుర్తించారు. విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో ఈ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. నియోజకవర్గ యొక్క సమిష్టి విజయాలను హైలైట్ చేశారు. అవార్డు గ్రహీతలను సత్కరించడానికి, విద్యావేత్తల విలువను నొక్కి చెప్పు దానికి సీనియర్ టిడిపి నాయకుడు బహావు ద్దీన్ పాల్గొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఎంపియుపిఎస్ తనకల్లు ప్రధానోపాధ్యాయులు జహూర్ బాను పాఠశాల సమాజంలో తన అంకితభావంతో కూడిన సేవ, సానుకూల ప్రభావం కోసం గుర్తింపు పొందారు. గాండ్లపెంట ఎంపీ యుపిఎస్ ఉపాధ్యాయులు అబ్దుల్ వజీద్ అంకితభావంతో కూడిన సేవ, తన పాఠశాల సమాజంలో సానుకూల ప్రభావం కోసం గుర్తింపు పొందారు. జి ఎండి ఎదుల్లా, ఎస్టిటి,ఉర్దూ ఎంపిపిఎస్ కుర్మల నల్లమాడ తన అంకితభావంతో కూడిన సేవ, తన పాఠశాల సమాజంలో సానుకూల ప్రభావం కోసం గుర్తింపు పొందారు. జిల్లా అవార్డు గ్రహీతలు శ్రీ సత్యసాయి జిల్లా లోని సమగ్ర శిక్ష విద్య పర్యవేక్షణ అధికారి ఎం అబ్దుల్ మాలిక్ విద్యా పర్యవేక్షణలో తన అత్యుత్తమ పాత్రకు జిల్లా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు.తలుపుల, నూతన కాలువ ఎంపిపిఎస్ ఎస్జీటీ ఎం. మహమ్మద్ సమీవుల్లా, తన పాఠశాల సమాజంలో తన అంకితభావంతో కూడిన సేవా సాను కూల ప్రభావాన్ని చూపినందుకు గుర్తింపు పొందారు. ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ అవార్డు గ్రహీత లను ప్రశంసిస్తూ, "విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే ఉత్తమ మూలం" అని పేర్కొన్నారు, పిల్లల విద్య, వ్యక్తిగత అభివృద్ధిలో విద్యా వేత్తలు పోషించే ముఖ్యమైన పాత్రను నొక్కి చెప్పారు.

## గిట్టుబాటు ధరతో అరటి పంటను కొనుగోలు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలో రైతుల పండించిన అరటి పంటను.. గిట్టుబాటు ధర కల్పించి టన్ను రూ. 22 వేలుతో.. ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చెన్నప్ప యాదవ్, సి .మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా 3.14 లక్షల ఎకరాలలో ఉద్యానపంటలు సాగుచేశారని, ఇందులో ఎక్కువ ఎకరాలలో అరటి పంటను లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి.. రైతులు సాగు చేశారని, అరటితోపాటు మిగిలిన ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు కూడా.. గిట్టుబాటు ధర లేక.. పెట్టిన పెట్టుబడులు అందక.. చేసినప్పుడు తీర్చలేక . ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ ప్రకటించవని చెప్పునే రైతులు పండించిన ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో పూర్తిగా అన్యాయం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి ఆదుకోకపోతే.. ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# భక్తులతో కిటకిటలాడిన జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం..

కూడేరు మేజర్ న్యూస్:– స్థానిక మండలం పరిధిలోని కూడేరులో వెలసిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నందు కార్తీక మాసం ఆఖరి దినం కావడంతో, భక్తులతో కిటకిటలాడినది.





ముఖ్యముగా స్వామివారిని దర్శించుకోవడానికి మహిళా భక్తులు తండోపతండాలుగా కదిలి వచ్చి, ఆలయం ప్రాంగణమంతయు ముగ్గులతో వివిధ రకాల పుష్పాలతో జ్యోతులను వెలిగించారు. ముఖ్యముగా రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో మహిళా భక్తులు ఉమ్మడి జిల్లా నల మూలల నుండి కాక, కర్ణాటక తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి కూడా నీలాగ మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆఖరి కార్తీక సోమవారం కావడంతో భక్తులు ఉదయం నుండి సాయంకాలం దాకా స్వామి వారిని దర్శించుకుని కార్తీకదీపంలను వెలిగించారు. ఓం నమశ్శివాయ హర హర శంభో అంటూ పార్వతీ పరమేశ్వరులను భక్తిశ్రద్ధలతో పూజించారు. వచ్చిన భక్తులకు ఒరుగంటి వారి అన్నదాన సత్రం యందు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు..

## కారు ఢీకొని.. వృద్ధుడు మృతి

గోరంట్ల, మేజర్ న్యూస్ : బూదిలి రహదారిలో రోడ్డు దాటుతున్న వృద్ధుడిని కారు ఢీకొనడంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని బూదిలి తండా కు చెందిన రైతు శంకర్ నాయక్ అలియాస్ గోపే నాయక్(74) అను వ్యక్తి తన పొలం లో పండించిన వరి పంటను కోయించి, వడ్లను గోరంట్ల ప్రధాన రహదారిపై అర పోశాడు. అయితే సోమవారం ఉదయం చలి ఎక్కువ ఉండటంతో చలి మంట వేసుకోవడానికి గడ్డి తీసుకొని రోడ్డు దాటుతుండగా బెంగళూరు నుండి గోరంట్ల వైపుకు వస్తున్న పెరుమాళ్ళ పల్లికి చెందిన ఉమా శంకర్ కారు ఢీ కొనడంతో రైతు శంకర్ నాయక్ అలియాస్ గోపే నాయక్(74) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## నసనకోట శివాలయములో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**కార్తీక దీపాలు వెలిగించిన పరిటాల సునీతమ్మ**

రామగిరి మేజర్ న్యూస్: కార్తీక మాసం హిందువులకు అత్యంత పవిత్రమైనది. సోమవారం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా రామగిరి మండలంలోని నసనకోట గ్రామంలోని పురాతన శివాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా దీపాలను వెలిగించి, దీపాలను కోనేరులో వదిలారు. అలాగే శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివానుగ్రహం ప్రజలందరి మీద ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు..



# త్వరలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం

**- బలిజ సంక్షేమ సంఘం, బలిజ మహిళా మండలి, బలిజ యూత్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని లోని కోటలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని త్వరలో ప్రతిష్టించనున్నామని బలిజ సంక్షేమ సంఘం, బలిజ మహిళా మండలి, బలిజ యూత్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు లోని కోటలో "జయహో శ్రీకృష్ణదేవరాయ" కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం బలిజ సంగం నాయకులు తొండమాల బాబు మాట్లాడుతూ అప్పటి శ్రీకృష్ణదేవరాయలు ధర్మవరం పట్టణంలో కోట నిర్మించడం జరిగిందని, కాలక్రమమైన ఆ వీధికి లోనికోటగా నామకరణం చేయ డం జరిగిందన్నారు. ఆ మహానుభావుని చిరకాలం గుర్తిండి పోయేలా కోట వీధిలోనే వారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. అంతేకాకుండా శ్రీ సత్యసాయి జిల్లాలో గల అన్ని మండలాలలో రాయలవారు పాలించిన వాటిలో కోటలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని పురావస్తు శాఖ అధికారులు గుర్తించి, ప్రభుత్వ అనుమతితో మరమ్మత్తులు చేయించి, పర్యాటక కేంద్రంగా మార్చాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేల్దారి చెన్న రాయుడు, అల్లం మూర్తి, తోట ప్రసాద్, పెరిమాలి రమాదేవి, ముక్కం కాశి, గోపి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## నృత్య పోటీలలో రాణించిన సూర్య హై స్కూల్ విద్యార్థిని యామిని

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాయి నగర్లో గల సూర్య ఉన్నత పాఠశాల విద్యార్థిని టీఎం. యామిని రాకింగ్ స్టార్స్ డాన్స్ ధర్మవరం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఇంటర్నేషనల్ డ్యాన్స్ 2025 పోటీల్లో ప్రతిభ ఘనపరిచి ప్రశంసా పత్రం పొందడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, డాన్స్ మాస్టర్ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాన్స్ మాస్టర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు టీఎం యామినీకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, నృత్యం పై కూడా చక్కటి అవగాహనతో పాటు ప్రాక్టీసులు కూడా చేయబడునని తెలిపారు.



## డిగ్రీ స్పాట్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోండి

**- ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు వివిధ గ్రూపులలో స్పాట్ అడ్మిషన్లు కలవు అని ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, కళాశాల ఇంచార్జి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మేనేజెంట్ కోటా కింద బిసిఎ, బీబీఏ గ్రూపుల నందు 18 సీట్లు, బీకాం నందు 30 సీట్లు, బీఎస్సీ కంప్యూటర్స్ నందు 25 సీట్లు, బీఎస్సీ బాటని నందు 15 సీట్లు కలవు అని, వీటికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఫీజు రీయింబర్స్మెంట్ లేదా స్కాలర్షిప్ పథకాలు వర్తించవు అని వారు తెలిపారు. సీట్లు కావలసిన వారు ఈ నెల 20వ తేదీ లోపల కళాశాల నందు సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9912679876 ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.



## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**- కవి సమ్మేళనం సెమినార్**

తాడిమర్రి, మేజర్ న్యూస్ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తాడిమర్రి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి శీనా నాయక్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం మరియు కవులపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక జెడ్.పి.హెచ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "కవి సమ్మేళనం అనేది కవులు తమ భావాలను ప్రజలకు చేరవేసే వేదిక. ఇది భారత సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీక. ప్రాచీన తెలుగు కవుల నుంచి ఆధునిక కవుల వరకు మన సాహిత్య సంపదను పరిచయం చేయడం అవసరం," అని పేర్కొన్నారు. అలాగే ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలుగు సాహిత్యాన్ని, సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్తున్న గ్రంథాలయ సంస్థను ఆమె అభినందించారు. కార్యక్రమంలో , ఉపాధ్యాయులు . నారాయణస్వామి ,. జీవరత్నం, వెంకట రమణ నాయక్, పి.ఇ.టి. ప్రతాప్ రెడ్డి, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపు విజయవంతం

చెన్నె కొత్తపల్లి : (మేజర్ న్యూస్)మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ విఘ్నేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన వారం రోజుల ప్రత్యేక శిబిరం (స్పెషల్ క్యాంపు) విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో భాగంగా, విద్యార్థులు గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై పూర్తి అవగాహన కల్పించారు. దీనితో పాటు, గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపును కూడా నిర్వహించి, ప్రజలకు వైద్య సేవలు అందించారు.చివరి రోజున వెంకటంపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, స్కూల్ విద్యార్థులకు చదువు, క్రీడల (%ాజూశీ్ౌ%) ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు అందరికీ ప్రభుత్వ పథకాల గురించి తెలియజేసి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటంపల్లి సర్పంచ్ జయరామిరెడ్డి విచ్చేసి శిబిరాన్ని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాలప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ (%ూ%) నరేంద్ర , మరియు కళాశాల బృందం సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## బీజేపీ నాయకుడికి పరామర్శ

**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ మండల పరిధిలోని మల్కాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు దేవిరెడ్డి శంకర్ రెడ్డి పాము కాటుకు గురై ప్ బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు శుక్రవారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి శంకర్ రెడ్డి ని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై అక్కడి వైద్యుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ"ప్రజల భద్రత, పార్టీ కార్యకర్తల సంక్షేమం మా ప్రధాన బాధ్యత. ఎవరైనా ప్రమాదంలో ఉన్నా, ఎవరైనా అన్యాయానికి గురైనా, బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. శంకర్ రెడ్డి త్వరగా పూర్తిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము" అని అన్నారు.. ఈ కార్యక్రమంలో అంగజాల రాజు పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ పవన్ కుమార్ రెడ్డి తదితరులు పరామర్శించారు



## టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఎంతో ఉపయోగకరం..

**మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్.**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :**ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ కార్యక్రమం కింద ఉపాధ్యాయులందరికీ టీచ్ టు ట్రైనింగ్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏపీ ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధంగా అయితే మన మూల్యాంకనం చేస్తామో ,అదేవిధంగా టీచ్ టూల్ అనేది ఉపాధ్యాయుల బోధన విద్యార్థులకు సక్రమంగా అందుతుందా లేదా అని తెలుసుకోవడం కోసం టీచ్ టూల్ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. వీటిని ఉపాధ్యాయులు అందరూ కూడా పాఠశాల తరగతి గదిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులందరూ బోధనా సామర్థ్యాన్ని మెరుగుపరుచుకొనుటకు టీచ్ టూల్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కొత్తపేట మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, జీవి జడ్పీఎస్ ప్రధానోపాధ్యాయులు సుమన, జగదీష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, సీఎంఆర్టీలు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో కవి సమ్మేళన కార్యక్రమం



**చెన్నేకొత్తపల్లి: (మేజర్ న్యూస్):** 58వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని, స్థానిక చెన్నేకొత్తపల్లి శాఖా గ్రంథాలయంలో సోమవారం నాడు కవి సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి కటిక మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవితలు, కథలు ప్రజలపై ఏ విధంగా ప్రభావం చూపుతాయి అనే అంశంపై సుదీర్ఘంగా వివరించారు.గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను గురించి గ్రంథాలయ అధికారులు మరియు పాఠకులు చర్చించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక కవులు, పాఠకులు తమ రచనలను, కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జయరాం పాలుపంచుకున్నారు. గ్రంథాలయాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలోసంతోష్, నారాయణస్వామి, భూపతి రెడ్డి, సతీష్, శ్రేయాన్స్ శ్రీరామ్, నాని స్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 30 పడకల ఆసుపత్రి లో బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని 30 ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గా డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి వివిధ ప్రాంతాలలో నాగసముద్రం గేట్ లేపాక్షి వెంగళమ్మ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించారు. ఉన్నత విద్య పీజీ చేయడానికి తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీల్లో విద్యనభ్యసించి తిరిగి నల్లమాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జనరల్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి స్వస్థలం సోమందేపల్లి మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన వారు కావడం. సొంత జిల్లాలోని పేదలకు వైద్య సేవలం దించాలన్న కొత్త నిశ్చయంతో ఉన్నారు దీంతో నల్ల మాడ 30 పడకల ఆస్పత్రిలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కొరత పరిష్కరించడం అయింది. పలువురు రోగులకు ఈ ఆస్పత్రిలో చికిత్స లు అందించి నట్లు తెలిపారు.

## "శివ"నామస్మరణతో భక్తుల పూజలు

### ప్రమిదలు వెలిగించి పూజలు చేసిన భక్తులు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని శివాలయం నందు కార్తీక మాస చివరి సోమవారం కావడం తో మహిళా భక్తులు శివనామస్మరణ జపిస్తూ ప్రమిదలు వెలిగించి పూజల నిర్వహించారు. హర హర మహాదేవా శంభో శంకర అంటూ శివుని ఆరాధిస్తూ పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయం లో ప్రమిదలు వెలిగించడం, పూజలు నిర్వహించడంతో శివాలయ ప్రాంతం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి రాత్రి వరకు మహిళలు పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని సైదాపురం ఆంజనేయ స్వామి ఆలయం వద్దనున్న శివాలయం నందు మహిళా భక్తులు ప్రమిదలు వెలిగించి పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బూదనాంపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ముదిగుబ్బ మండలం లోని బూదనంపల్లి సచివాలయాన్ని సోమవారం ఎంపీపీ గొడ్డుమర్రి ఆది నారాయణ యాదవ్ సందర్శించారు.గ్రామ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సచివాలయం సిబ్బంది తో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు ఇచ్చారు.సేవల నాణ్యతను మెరుగు పరచాలని, ప్రతి కుటుంబానికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాభివృద్ధి, ప్రజా సేవలను మరింత బలపరచడమే ఈ సందర్శన ఉద్దేశ్యమని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి

# ఉత్సవాలకు ప్రభుత్వ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ వేడుకలు నవంబర్ 13 నుండి ప్రారంభమై 23 వరకు పుట్టపర్తిలో అద్భుతంగా జరగనున్నాయని ఆయన సోమవారం ఒక ప్రకటనలో వివరించారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తిలో ఈ శతజయంతి వేడుకలు చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సూచనలు జారీ చేసిందని, వాటి ప్రకారం జిల్లా యంత్రాంగం మొత్తం సిద్ధమైందని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని విభాగాల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. భగవాన్ శతజయంతి ప్రధాన కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేయనున్నారని, అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు హాజరుకానున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు పుట్టపర్తి క్షేత్రానికి 96,250 మంది భక్తులు విచ్చే శారని, వారిలో చాలామంది సాయి 100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. సోమవారం కేంద్ర మంత్రి యష్ గోయల్, భారత ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవై తదితరులు పుట్టపర్తి సందర్శించినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తికి 19 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 1,101 మంది యాత్రికులు వాటిని వినియోగించుకున్నారని తెలిపారు. అదనంగా 232 మంది యాత్రికులు వివిధ బస్సుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం కర్ణాటక నాగేపల్లి, శిల్పారామం, సాయి నగర్ క్రికెట్ గ్రౌండ్, అమూల్య లేఅవుట్, పరేడ్ గ్రౌండ్, ఆనంద్ విలేజ్, సందీప్ బేల్యూ, చెరుకూరి గ్రౌండ్, బుక్కపట్నం రోడ్డు, కమ్మవారి పల్లి తదితర పది ప్రదేశాలు ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 94,795 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, 24,400 మందికి తాత్కాలిక వసతి కల్పించినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ వాహనాలలో 12 అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్, 26 బేసిక్ లైఫ్ సపోర్ట్ వాహనాలను సిద్ధం చేశారు. అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సీలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.



## ఎన్.ఎం.ఎం.ఎస్. మెటీరియల్ వితరణ

**చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షా సామగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక సహకారంతో నిర్వహించారు. ఎన్ఎంఎస్ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో, ప్రముఖ విద్యావేత్త మరియు మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఈ మెటీరియల్‌ను పాఠశాలకు విరాళంగా అందించారు.ఐఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ-2 ప్రసన్న కుమార్ నాయుడు పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్ఎంఎస్ వంటి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి విజయం సాధించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓబులమ్మ మాట్లాడుతూ లక్ష్మణరావు ఉదారతను, జన విజ్ఞాన వేదిక సహకారాన్ని కొనియాడారు. ఈ డొనేషన్ ద్వారా తమ పాఠశాల విద్యార్థులు మరింత ఉత్సాహంగా పరీక్షలకు సన్నద్ధమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు కూడా పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. లక్ష్మణరావు విరాళం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారి విద్యాభ్యాసానికి బలాన్ని చేకూర్చిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## ప్రత్యేక అలంకరణతో దర్శనమిచ్చిన బోగి రామలింగేశ్వరుడు..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన కోట వీధిలో గల భోగి రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో భోగి రామలింగేశ్వర అవతారంలో ఉన్న శివుడికి ఆలయ అర్చకులు పలు రకముల పుష్పములతో రామలింగేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి అనంతరం పాలు పెరుగు శుద్ధ జలాలతో పాటు వివిధ రకాల పదార్థాలతో అభిషేకం నిర్వహించి పూజ దీపారాధన చేసి రామలింగేశ్వరుడికి ఇష్టమైన బిల్వపత్రాలతో పూజలు నిర్వహించడం జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో అర్చకులతో పాటు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న గ్రంథాలయంలో సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించామని గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ సత్యంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగదీష్, రమేష్ , బాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ, కవితలు, కథలు, ప్రజలపై ఏవిధమైన ప్రభావాన్ని చూపుతాయని ఆయన విద్యార్థులకు వివరించారు. కవులు, తిక్కన ,పోతన, ఎర్రాప్రగడ, వాల్మీకి, మొదలగు కవల గురించి వారు రచించిన కవితలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ సత్యంబాబు, 15 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గౌరవ వేతనాల విడుదలపై

# ఇమామ్, మౌజన్‌ల హర్షం

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మౌజన్‌లు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాలను విడుదల చేయడంపై మండల కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో మండల ఇమామ్, మౌజన్ సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన లో ఇమామ్,మౌజన్‌ల గౌరవ వేతనాలు ఆగిపోయి ఎన్నో కుటుంబాలు ఇబ్బం దులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మైనారిటీల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసు కుని, పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాల కోసం రూ. 90 కోట్లను విడుదల చేయడం ముస్లిం మైనారిటీలకు భారీ ఊరటగా పేర్కొన్నారు.భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ముఖ్య మంత్రి ఇచ్చిన హామీని 24 గంటల్లోనే అమలు చేయడం మైనారిటీల పట్ల చూపుతున్న నిజమైన అభిమానం, సంక్షేమ దృక్పథానికి నిదర్శ నమని తెలిపారు.మస్జిద్‌లు, మదర్ సాలు, మౌజన్‌లు, మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మండల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ ఎల్లప్పుడూ ముందుండటం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో ఇమామ్, మౌజన్ సంఘం అధ్యక్షుడు దుగినేపల్లి అలీ, మా భాష, షేక్ మహ బూబ్, జియావుల్లా, రెడ్డి బాషా, మస్తాన్ వలి, నౌషాద్ మౌలా నా, పక్కిర్ సబ్, ఇమామ్ సాబ్, హాజరత్ జాబివుల్లా, రౌఫ్, ఖాసీం, కాలేషా, లాలూ సాబ్, షఫీ, బాబ్‌జాన్, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

### బాబా శతజయంతికి

# ఏర్పాట్లు సర్వం సిద్ధం

- నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక
- రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టపర్తికి చేరుకుంటున్న వైనం
- 6000 కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలు మొహరింపు డ్రోన్లతో భద్రత ఏర్పాట్లు పర్యవేక్షణ
- నేటి వేణుగోపాల స్వామి రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి




**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతజయంతోత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. శతజయంతోత్సవాలు కనీ విని ఎరుగని రీతిలో సత్య సయి ట్రస్ట్ ఏర్పాట్లు చేశారు. పుట్టపర్తి రహదారులు ప్రశాంతి నిలయం పరిసరాలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దారు. శత జయంతి వేడుకలు కేవలం ఆధ్యాత్మిక వేడుకగా కాకుండా పుట్టపర్తి చరిత్ర ప్రపంచానికి మరింతగా తెలిసేలా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

**నేడు చంద్రబాబు, వెంకయ్య నాయుడు, పవన్ కళ్యాణ్ రాక....**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మంగళవారం సాయంత్రానికి పుట్టపర్తికి చేరుకోనున్నారు. చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం అనంతపురం చేరుకొని అక్కడ మీద కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం పుట్టపర్తి చేరుకుంటారు. అదేవిధంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మంగళవారం హైదరాబాదు నుంచి నేరుగా పుట్టపర్తి వస్తారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా విజయవాడ నుంచి నేరుగా పుట్టపర్తి చేరుకుంటారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం రాత్రి పుట్టపర్తి లోనే బస చేస్తారు. బుధవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కలిసి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే మహిళా దినోత్సవంతో పాటుజయంతి వేడుకల్లో పాల్గొంటారు.

**రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాక..**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ఉదయం ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి కి చేరుకుంటారు. మొదట సాయి కుల్వంతాలు నందు సత్యసాయి సమాధిని దర్శించుకుని అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. హిల్ వ్యూ స్టేడియం నందు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సత్య సాయి జయంతి వేడుకల్లో పాల్గొంటున్నట్లు సత్య సాయి ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ నజీర్ అహ్మద్ కూడా బుధవారం నరేంద్ర మోడీ పాల్గొనే కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

**ప్రధాని పర్యటన కు పటిష్ట భద్రత....**

పుట్టపర్తిలో జరగనున్న ప్రధానమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని భద్రతా వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఏజెన్సీలు కూడా పటిష్టం చేశాయి. ఇటీవలనే ఢిల్లీలో ఉగ్రవాదుల దాడి జరిగిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి పర్యటనను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత వ్యవస్థ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, దేశవ్యాప్తంగా పలువురు వివిధ వస్తున్న దృష్ట్యా కని విని ఎరుగని రీతిలో ఏర్పాట్లు ముమ్మరం చేశామన్నారు. రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి ప్రత్యేక రిజర్వు బలగాలను ఇంటలిజెన్స్ విభాగాల నుంచి 3,000 మంది పోలీసులు జిల్లాకు సంబంధించి మరో 2000 వేల మంది పైగా పోలీస్ యంత్రాంగం విధుల్లో పాల్గొంటుందన్నారు. వీరితోపాటు గ్రే హౌండ్స్, ప్రత్యేక పోలీసులు యాంటీ, సపోర్టేస్ విభాగాలు, బాంబు స్క్వాడ్ సిబ్బంది పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**నేడు వేణుగోపాల స్వామి రథోత్సవం..**

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో మంగళవారం వేణుగోపాల స్వామి రథోత్సవాన్ని సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే రథోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేశ విదేశాలకు చెందిన లక్షలాదిమంది భక్తులు ఈ రథోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ప్రతి ఏటా నవంబర్ 18వ తేదీన జరిగే ఈ రథోత్సవాన్ని ఆలకించడానికి లక్షల్లో భక్తులు వస్తున్న సందర్భంగా పోలీస్ బందోబస్తు అణువణువునా నిఘా ఉంచారు. ఉగ్రదాడి నేపథ్యంలో అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీలు చేస్తూ పోలీసులు తనదైన రీతిలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి..

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున రెడ్డి, ఆనంద్, రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 395 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

### అనంతపురం జిల్లా పోలీసుకార్యాలయంలో

# ఫిర్యాదుల పరిష్కార వేదిక,కు 83 ఫిర్యాదులు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన న్యాయం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ఈరోజు భారీగా స్పందన లభించింది. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి మొత్తం 83 పిటీషన్లు అందాయి.జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలపై, అనంతపురం అర్బన్ డీఎస్పీ, శ్రీనివాసరావు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఉదయం నుండే జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పోలీసు కాన్ఫరెన్స్ హాలుకు తరలి వచ్చారు. ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను స్వేచ్ఛగా వివరించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించింది.డీఎస్పీ స్వయంగా ప్రతి పిటీషనర్ తో ముఖాముఖి మాట్లాడి, సమస్యల వివరాలు తెలుసుకున్నారు. అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి, ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు వెంటనే ప్రారంభించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అధికారులు నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ,ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే పోలీసు శాఖ ప్రధాన ధ్యేయం. వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, న్యాయపరమైన చర్యలు తప్పనిసరిగా తీసు కుంటాం, అని తెలిపారు. ఈరోజు అందిన పిటీషన్లలో భార్యాభర్తల తగాదాలు, కుటుంబ కలహాలు, భూమి,రస్తా వివాదాలు, స్థానిక గొడవలు వంటి అంశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.ప్రజల సమస్యలను దగ్గర నుండే విని, వెంటనే చర్యలు తీసుకోవడమే ఈ వేదిక ప్రత్యేకత. ఈ కారణంగా ప్రజలు ఈ కార్యక్రమంపై విశ్వాసంతో పెద్ద సంఖ్యలో పిటీషన్లు అందజేస్తున్నారని అధికారులు తెలిపారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## శ్రీ సత్యసాయి జయంతికి స్మారక నాణెం, తపాలా స్టాంపు విడుదల..

**సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు రత్నాకర్..**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – శ్రీ సత్య సాయి శతజయంతి వేడుకలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం శ్రీ సత్య సాయి బాబా చిత్రంతో కూడిన స్మారక నాణెంతో పాటు తపాలా స్టాంపు విడుదల చేయనుందని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టి ఆర్జే రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం ప్రశాంతి నిలయంలోని రేడియో సాయి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు దాదాపు ఏడాది క్రితమే ప్రారంభమయ్యాయి అని, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు సేవా సంస్థలు, పూర్వ విద్యార్థులు, వేలాదిమంది వాలంటీర్ల సమన్వయంతో పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శత జయంతి వేడుకలకు దేశంలోని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన మంత్రులు విచ్చేస్తారన్నారు. దాదాపు ఏడాది కాలం నుంచి ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో 2002 పైగా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. గతం నుంచి వేణుగోపాలస్వామి రథోత్సవముగా పిలువబడిన ఈ కార్యక్రమం ఇప్పటినుంచి శ్రీ సత్యసాయి రథోత్సవముగా పునరుద్ధరించబడిందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పుట్టపర్తికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం, భక్తుల రాకపోకలను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు 45 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నదన్నారు. శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలలో భాగంగా ఏడాది గ్లోబల్ భాగస్వామ్యం విస్తరించిందని, ఫీజీ నిర్వహించిన శోభాయాత్రల నుంచి ఎవరెస్ట్ బేస్ క్యాంపు వద్ద భక్తులు స్వామి చిత్రాన్ని తీసుకెళ్లడం వరకు, న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో ప్రదర్శనల వరకు ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి ప్రేమ తత్వాలు ప్రతిధ్వనించాయన్నారు. భారతదేశంలోని మెట్రో రైళ్లలో స్వామి సందేశాలు ప్రసారం అవుతున్నాయన్నారు., మీడియా అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శ్రీ సత్య సాయి సేవ సంస్థల ఆల్ ఇండియా అధ్యక్షులు నిమిష్ పాండే మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు సందర్భంగా దేశం మొత్తం భక్తి తరంగాలతో నిండిపోతుందన్నారు. ఈ పవిత్ర భూమి ఇప్పుడు నిజంగా స్వర్గంలా మారిందన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రారంభమైన అన్న వితరణ

**గురు స్వామి- విజయ్ కుమార్, ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి వెంకట జయప్రకాష్.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్

పట్టణంలోని కేశవ నగర్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 17వ తేదీ నుండి 2025 జనవరి 5వ తేదీ వరకు అన్న వితరణ కార్యక్రమాన్ని గురుస్వామి విజయ్ కుమార్, ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి వెంకట జయప్రకాష్ చేతులు మీదుగా కార్యక్రమాన్ని మొదటి రోజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ అన్న వితరణ కార్యక్రమాన్ని దాతలు, అయ్యప్ప స్వామి భక్తాదుల సహాయ సహకారాలతో నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. ప్రతిరోజు 450 మంది నుంచి 600 మంది వరకు అయ్యప్ప మాల ధారణ భక్తాదులు భిక్షకు రావడం జరుగుతోందని తెలిపారు. ఈ అన్న వితరణ కార్యక్రమం 2025 జనవరి 5 తో ముగుస్తుందని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 నుండి 2 గంటల వరకు ఉచిత అన్న వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను అందరికీ తెలియజేయడమే మా లక్ష్యము అని తెలిపారు. తదుపరి గురుస్వామి విజయ్ కుమార్ తోపాటు ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి వెంకట జయప్రకాష్ దాతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత కృతజ్ఞతలను తెలియజేసి, అయ్యప్ప ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ అన్న వితరణ పట్ల అయ్యప్ప మాలధారణ భక్తాదులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, గురుస్వామికి ఆలయ కమిటీ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు..

## గౌనివారిపల్లిలో 72వ అఖిల భారత సహకార పతాక ఆవిష్కరణ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని గౌనివారిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 72వ అఖిల భారత సహకార పతాక ఆవిష్కరణ కార్యక్రమం సహకార సంఘం చైర్మన్ రవి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ - అశ్వర్థరెడ్డి, కోరేవాండ్లపల్లి బాబు రెడ్డి, రంగప్ప, కె రామచంద్రప్ప, సొసైటీ స్థల దాత మోహనరెడ్డి, ఎస్ డి ఎల్ సి ఓ నారాయణమూర్తి, సూపర్ వైజర్ యశోదమ్మ, గోవిందరెడ్డి, గౌనివారిపల్లి సిఈఓ సాయిరాం, సోమఘట్ట సిఈఓ శంకర్, సొసైటీ సిబ్బంది మరియు నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోండి

**మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలో మంజూరైన హౌసింగ్ పథకంలో భాగంగా పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ కార్యక్రమంను ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమం జౌళి మరియు వస్త్ర పరిశ్రమ శాఖా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి కోరారు. సోమవారం పులేరు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త బయన్న పల్లి గ్రామం నందు పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా ఇల్లు నిర్మించుకొనుటకు స్థలం ఉండి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయు కార్యక్రమం నందు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, కొత్త బయన్న పల్లి వెంకటరమణప్ప, మరెడ్డి పల్లి నరసింహులు మాజీ సర్పంచ్ తిప్పన్న, డీలర్ రామచంద్రా రెడ్డి, డీలర్ గంగాధరపప్ప, డిష్ శ్రీనివాసులు, జైపాల్ మరియు పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్, బేస్బాల్ పోటీలకు కుంటిమద్ది విద్యార్థినులు ఎంపిక

**పీడి ఓబులేసు**



రామగిరి మేజర్ న్యూస్: ఆదివారం రోజున అనంతపురంలోని ఆర్డిటి గ్రౌండ్ నందు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్ 17 జిల్లా స్థాయి సాఫ్ట్బాల్, బేస్బాల్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ ఎంపిక పోటీలలో కుంటిమద్ది ఉన్నత పాఠశాల విద్యార్థు లు కూడా పాల్గొనడం జరిగినది. ఈ ఎంపికలలో కుంటిమద్ది విద్యార్థులు జనని 9వ తరగతి అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో జరిగే సాఫ్ట్ వాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగినది అని పిడి ఓబులేసు పేర్కొన్నారు. ఈ పోటీలు ఈనెల 20వ తారీకు నుంచి పశ్చిమగోదావరిలోని వీరవాసరం నందు జరుగును అని అదేవిధంగా పి సింధు ఏడవ తరగతి విద్యార్థిని కూడా మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగినది ఈ పోటీ లు డిసెంబర్ మొదటి వారంలో నంద్యాల జిల్లాలోని అహోబిలం లో జరుగుతాయి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్రా ఓబులేసు ను పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు శ్రీ బాలకృష్ణ రెడ్డి , స్కూల్ కమిటీ చైర్మన్ జగన్నాథం , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించడం జరిగినది. అలాగే రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గ్రంథాలయంలో కవి సమ్మేళన కార్యక్రమం

**చెన్నేకొత్తపల్లిమేజర్ న్యూస్** 58వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని, స్థానిక చెన్నేకొత్తపల్లి శాఖా గ్రంథాలయంలో సోమవారం నాడు కవి సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి కటిక మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవితలు, కథలు ప్రజలపై ఏ విధంగా ప్రభావం చూపుతాయి అనే అంశంపై సుదీర్ఘంగా వివరించారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను గురించి గ్రంథాలయ అధికారులు మరియు పాఠకులు చర్చించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక కవులు, పాఠకులు తమ రచనలను, కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జయరాం పాలుపంచుకున్నారు. గ్రంథాలయాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలోసంతోష్, నారాయణస్వామి, భూపతి రెడ్డి, సతీష్, శ్రేయాన్స్ శ్రీరామ్, నాని స్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉప్పరపల్లి గ్రామంలో ప్రమీల మరణంపై హరీష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి

**-బాధ్యులపై కఠిన చర్యలు తప్పనిసరి**

**అధికారంలో లేకపోయినా వైసీపీ గుండాల ఆగడాలు ఆగడం లేదు- హరీష్ బాబు.**



బత్తలపల్లి మేజర్ న్యూస్: బత్తలపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామంలో బీజేపీ నాయకుడు ముత్యాలు గారి భార్య కె. ప్రమీల సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఆదివారం రోజున అదే గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సుంకన్న, అలాగే బత్తలపల్లి ప్రాంతానికి చెందిన వసూరప్ప, ప్రమీల పై దాడి చేసినట్టు ఆరోపించారు. ఈ దాడి కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ప్రమీల ఆత్మహత్యకు పాల్పడ్డారని కుటుంబ సభ్యులు వేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఉప్పరపల్లి గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామానికి చేరుకున్న హరీష్ బాబు, ప్రమీల గారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను అర్థం చేసుకున్నారు. తదుపరి, హరీష్ బాబు పోలీస్ అధికారులతో సమావేశమై ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. బాధ్యులకు ఎలాంటి రాజకీయ అండా, ఒత్తిడి లేకుండా ఈ కేసును అత్యంత ప్రాధాన్యంతో విచారించాలని కోరారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ

"అధికారంలో లేకపోయినా వైసీపీ గుండాల ఆగడాలు ఆగడం లేదు. పవర్ పోయినా పాత గూండాగిరి మాత్రం మిగిలే ఉంది. మహిళపై దాడి చేసి ప్రాణాలు తీసే పరిస్థితి వరకు నెట్టడం దారుణం. ప్రమీల మరణానికి బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టే తీరుతాం" అని తీవ్రంగా పేర్కొన్నారు.

## కాటి కోటేశ్వర స్వామి క్షేత్రంలో ఘనంగా వేడుకలు



తాడిమర్రి మేజర్ న్యూస్ : పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కాటి కోటేశ్వర స్వామి క్షేత్రంలో సోమవారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో భక్తాదులు పెద్దఎత్తున ఆలయాన్ని దర్శించుకొని స్వామివారికి అభిషేకాలు, ఆర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు, 365 ఒత్తుల దీపం వెలిగించి పార్వతీ పరమేశ్వరుల కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీ బ్రహ్మసూత్ర శివాలయంలో కూడా ఉదయం నుండి భక్తుల రద్దీ కనిపించింది. భక్తులు నారీ కేళములు, టెంకాయ, పూలు సమర్పించి స్వామివారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో మహిళలు, పురుష భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి - ఏఐకేఎంఎస్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలైన ప్రజలకు ఇళ్ల పట్టాల స్థలాలు లేని వారికి ఇవ్వాలనీ ఏఐ కే ఎం ఎస్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తహసిల్దార్ సమర్పించారు. అఖిల భారత రైతు కూలి సంఘం సి నాగరాజు మాట్లాడుతూ కనేకల్ మండల కేంద్రంలో కె కొత్తపల్లి గ్రామంలోని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల ఉన్నారు. వీరందరూ ఎస్సీ, ఎస్టి, బిసి మైనార్టీ కులాలకు చెందిన వారు వీరందరు కేవలం కూలిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతంలో వారికి 3 సెంట్లు, పట్టణంలో వారికి 2 సెంట్లు, పట్టాలిస్తానని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాగ్దానం చేయడం జరిగింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18నెలలు కావస్తున్నది. కానీ ఇంతవరకు అమలు కాలేదు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇప్పుడైనా నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాల కొరకు అప్లికేషన్స్, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ లతో పాటు పాస్ ఫోటోలు అర్జితో జతపరచడమైనది. కావున తమరు మేము ఇచ్చిన అర్జీలను అన్ని%శీ%టిని పరిశీలించి అర్హులైన పేదలందరికీ వారందరికీ పట్టాలు ఇవ్వాల్సిందిగా డిప్యూటీ తహసిల్దార్ ని కోరామన్నారు. మా అర్జీలన్నీ ఆన్లైన్ లో ఎక్కించవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం అనంతపురం జిల్లా కార్యదర్శి సి నాగరాజు, కమిటీ సభ్యులు మల్లయ్య, లింగన్న, ఐ ఎఫ్ టి యు చిక్కన్న, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల పై
# పని భారం తగ్గించాలి

**8 వరకు పనిగంటలు తీసేసి నిర్దిష్టమైన జీతాలను చెల్లించాలి**

**పెండింగ్ లో ఉన్న అన్ని ఇన్సెంటివ్స్ విడుదల చేయాలని డిమాండ్**

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 17:** కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు పనిభారాన్ని పూర్తిగా తగ్గించాలని అనంతపురం జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని వారు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు హరినాథ్ రెడ్డి, అనూష, దివ్యభారతి, సువర్ణ, దేవి, సుప్రియలు మాట్లాడుతూ... ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కి రాత్రి పూట ఎఫ్ ఆర్ ఎస్ హాజరు వేస్తే 5000 రూపాయలు ఇన్సెంటివ్స్ ఇస్తాము,లేదా ఇవ్వము అన్న సర్క్యులర్ వలన 10032 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ తీవ్రమయిన ద్రిగ్భాంతికి లోనూ అయ్యారు.రాష్ట్రము లోని హెల్త్ డిపార్ట్మెంట్ లో ఏ ఒక్క కేడర్ కు లేని విధంగా ఇలా రాత్రి పూట ఎఫ్ ఆర్ ఎస్ అనేది వేదనకు గురి చేస్తున్నది.గత 2 సంవత్సరాలుగా ,ఈ సంవత్సరం 40 రోజుల సమ్మెలో హెల్త్ మినిస్టర్ 8 ఎఫ్ ఆర్ ఎస్ తీసేస్తామని, నిర్దిష్టమైన జీతాన్ని చేస్తాము అని మాట ప్రకారం సమ్మె విరమించారు. మారు మూల పల్లె లో,అటవీ ప్రాంతాలలో విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఉరికి చివర,కొండల ప్రాంతాలలో ఉండటం వాన ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా చాలా అవాంఛనీయ ఘటనలు సి హెచ్ ఓ లకు జరిగాయి. ఇదే విషయాన్ని హెల్త్ మినిస్టర్ కూడా పలు సందర్భాల్లో చెప్పారు. ఎలక్షన్ సమయంలో లోకేష్ కూడా ఎనిమిది గంటలకు ఎఫ్ఆర్ ఎస్ అనేది అనైతిక చర్యగా భావిస్తున్నాం అని, ప్రభుత్వం వస్తూనే తీసివేస్తాము అని ఏపీఎంసీఏ లీడర్స్ కు మాట ఇచ్చినారు.కావున ,గ్రామాలలో,మారుమూల ప్రాంతాలలో,అటవీ ప్రాంతాలలో ఎలాంటి సౌకర్యాలు లేని చోట ఆరోగ్య విస్తృతంగా ప్రజలకు సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు మాట ఇచ్చినట్టు 8 ఎఫ్ ఆర్ ఎస్ తీసి వేసి, నిర్దిష్టమైన జీతాన్ని చేసి న్యాయం చేయాలని,అలాగే 8 నెలల ఇన్సెంటివ్స్ బకాయిలను కూడా వెంటనే విడుదల చేసి ఆర్థికంగా నలిగిపోతున్న 10032 కుటుంబాలకు ఆదుకోవాలి అని మరియు సిహెచ్ఓ లకు పని భారం తగ్గించాలని హెల్త్ మినిస్టర్,లోకేష్ ,అధికారులను ఏపీ ఎంసీఏ అసోసియేషన్ తరపున ప్రత్యేకంగా కోరారు.

## ఉమ్రా యాత్రకు వెళ్లిన యాత్రికులు
# మృతి చెందడం చాలా బాధాకరం

**నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 17:**



ఉమ్రా యాత్రకు వెళ్లిన హైదరాబాద్ కు చెందిన 42 మంది యాత్రికులు మృతి చెందడం చాలా బాధాకరమని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. సౌదీలో జరిగిన ఈ ఘటన అత్యంత బాధాకరమని శోచనీయమని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ఆయన వ్యక్తం చేశారు. మక్కా నుంచి మదినాకు వెళ్తున్న సమయంలో డీజిల్ ట్యాంకర్ ను బస్సు ఢీకొన్న ఘటనలో భారీ పేలుడు సంబంధించి 42 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలియజేశారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మృతి చెందిన వారి మృతదేహాలను ఇక్కడికి రప్పించేందుకు కేంద్ర మంత్రి జయశంకర్ ప్రత్యేక చొరవతో మృతదేహాలను రప్పించేందుకు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా అల్లా వారికి జన్నతుల్ ఫిర్దోస్ లో స్థానం కల్పించాలని ప్రార్థించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరారు.

## మూడు రోజులు స్వచ్ఛ గ్రామ
# పంచాయతీ పై శిక్షణ కార్యక్రమం

**బొమ్మనహాళ్ : మేజర్ న్యూస్**: బొమ్మానహల్ కార్యాలయంలో స్వచ్ఛ గ్రామ పంచాయతీ పై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ సోమవారం తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంశంపై ఈనెల 18, 19, 21, తేదీల్లో శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.18వ తేదీన పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులకు ఉప సర్పంచ్లకు 19వ తేదీన మహిళ సంఘాల లీడర్లకు 21వ తేదీన గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఉపసర్పంచులు మహిళా సంఘాల లీడర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# కోట్లు సంపాదిస్తున్న తెదేపా అక్రమ మట్టి దందా

## జై భీమ్ బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిందనూరు నాగరాజు



**బొమ్మనహాళ్ మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలో తెదేపా నాయకుల అక్రమ మట్టి దందా కోట్ల రూపాయల అక్రమ ఆదాయాన్ని తెచ్చి పెడుతూ ఉందని జై భీమ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు సోమవారం విలేకరుల సమావేశంలోఆరోపించారు. మీడియా కోడై కూసిన ఎంత మాత్రం పట్టించుకోకుండా బరితెగించి అక్రమ మట్టిని పొరుగు రాష్ట్రానికి తరలిస్తూ కోట్లాది రూపాయలు వెనుకేసుకుంటున్నారు. మీడియాలో వార్తలు వస్తూనే ఉంటాయి ఎవరూ పట్టించుకోవద్దు అంటూ సాక్షాత్తు ముఖ్య నాయకుడే తన అనుచరులకు ధైర్యం చెప్పి దందా చేయిస్తున్నట్లు ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారని మాకు సమాచారం అందుతూ ఉంది అన్నారు.ఈ విషయాన్ని బహుజన సమాజ పార్టీ ఎన్నోసార్లు మీడియా ముఖంగా ప్రశ్నించినప్పటికీ సహజ వనరుల దోపిడీని ఎంత మాత్రం ఆపకుండా రోజు రోజుకూ బరితెగించి అక్రమ మట్టి దందాను మరింత ఎక్కువ చేస్తూ పెద్ద ఆదాయ మార్గంగా పరిగణించి దండుకుంటున్నారు. ఒకవైపు హిరేహాళు మండలంలో వందలాది టిప్పర్లతో భారీ యంత్రాలతో చేస్తున్న మట్టి దందాను ఎన్నోసార్లు బట్టబయలు చేసిందన్నారు. బహుజన సమాజ్ పార్టీ, అదేవిధంగా ఇసుక దందాను కంకర దందాను కూడా బట్టబయలు చేసిందన్నారు. సంబంధించిన అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ప్రెస్ మీట్ లు పెట్టినా అధికారులకు ఫిర్యాదు చేసినా మీడియా మొత్తం కోడై కూసినా తెదేపా నాయకుల సహజ వనరుల దోపిడీ మాత్రం ఎంత మాత్రం తగ్గింది లేదు కానీ ఇంకా పెరుగుతూనే ఉంది. వెనకేసుకొచ్చే మీడియా కూడా ఈరోజు ఈ దందాలను ఎండగడితే ఉన్నారంటే ఈ అద్భుతం ఏ స్థాయికి చేరుకున్నాయో ఆలోచించాలని ప్రజలకు మనవి చేస్తున్నాను. సంబంధించిన అధికారులు ఇప్పటికైనార్ చర్యలు తీసుకోవాలని లేదా బహుజన సమాజ్ పార్టీ నేరుగా రంగంలోకి దిగి అడ్డుకోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నామన్నారు.

# పరిశుభ్రత పనులు చేయించడంలో రాపిడో ఏజెన్సీ విఫలం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో.. పారిశుధ్య పనుల ఏజెన్సీ నిర్వహిస్తున్న రాపిడో సంస్థ... పాఠశాలల ఆవరణంలో.. పరిశుభ్రత పనులు చేయించడంలో.. విఫలం చెందిందని సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఆనంద్ కు ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లన్న, ఏం ఎస్ఎఫ్ నాయకులు నాగేష్, ఎస్సీ ఎస్టీ ఫోరం జిల్లా నాయకులు రామాంజనేయులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పలు అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఆవరణంలో.. పరిశుభ్రత లోపించిందని.. పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయని, చెత్త చదరం పేరుకుపోయి.. అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయనీ తెలిపారు. వర్కర్ల ద్వారా పరిశుభ్రత పనులు చేయించాల్సిన రాపిడ్ ఏజెన్సీ నిర్వాహకులు... క్షేత్రస్థాయిలో.. పాఠశాలలను రెగ్యులర్ గా.. తనిఖీలు చేయడం లేదని.. వివరించారు. పాఠశాల ఆవరణలలో



పరిశుభ్రంగా లేకపోవడంతోనే విద్యార్థులు తరచు అనారోగ్యాలు బారిన పడుతున్నారని తెలిపారు. పారిశుధ్య పనుల నిర్వహణలో.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాపిడో ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి జిల్లా సాఫ్ట్ బాల్ పోటీలకు
# మరుట్ల 2 కాలనీ విద్యార్థి ఎంపిక

**కూడేరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని,మరుట్ల రెండవ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎం శరవన్ కుమార్ సాఫ్ట్ బాల్ జిల్లా టీంకు ఎంపికైనట్లు పాఠశాలప్రధానోపాధ్యాయులు ధనుంజయ తెలియజేశారు. నవంబర్ 22వ తేదీ నుంచి తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అనంతరం జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ ను, క్రీడా కారుడిని అభినందించారు..

## దివ్యాంగుల పెన్షన్
# పునః పరిశీలన వాయిదా

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణం నందు దివ్యాంగుల పెన్షన్ పునః పరిశీలన వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 19 నుండి 21 వరకు జరగవలసిన దివ్యాంగుల పెన్షన్ పునః పరిశీలన వాయిదా పడింది.నవంబర్ 23న పుట్టపర్తి జిల్లాలో జరగబోయే సత్యసాయి జయంతి వేడుకలు సందర్భంగా హాజరయ్యే విఐపి లు, భక్తులకు వైద్య సేవలు అందించడానికి వైద్యుల హాజరవుతున్నారు. కావున ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు నోటీసులు అందుకున్న దివ్యాంగుల పెన్షన్ దారులు హాజరు కావలసిన అవసరం లేదని తెలిపారు. తదుపరి దివ్యాంగుల పెన్షన్ పునః పరిశీలన తేదీని మరోసారి నోటీసుల ద్వారా తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు.

## నేడు పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి రథోత్సవం

### రథోత్సవ వేడుకలకు మాజీ ఉప రాష్ట్రపతి

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలలో భాగంగా మంగళవారం ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి లో శ్రీ సత్యసాయి రథోత్సవం జరగనుంది. శ్రీ సత్య సాయి జయంతి వేడుకలకు మంగళవారం ఉదయం జరిగే శ్రీ సత్య సాయి రథోత్సవంతో అంకురార్పణ జరగనుంది. గత ఏడాది వరకు శ్రీ వేణుగోపాల్ స్వామి రథోత్సవంతో శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు ప్రారంభం అవుతుండగా ఈ ఏడాది నూతనంగా రథం తయారయింది. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సహకారంతో నూతన రథం సిద్ధం కాగా మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ సత్యసాయి రథోత్సవం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం జరగనున్న శ్రీ సత్య సాయి రథోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితరులు హాజరుకానున్నారు శ్రీ సత్య సాయి రథోత్సవానికి సంబంధించి పెద్ద వెంకమ రాజు కళ్యాణమండపం నుంచి గోపురం గేట్ వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను, తీగలను తొలగించి ఒక వైపున ఎత్తుగా ఉన్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసి, రథం రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. మంగళవారం ఉదయం ప్రారంభమయ్యే శ్రీ సత్యసాయి రథోత్సవం కు పుట్టపర్తి పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పార్టీలో ప్రాధాన్యత కల్పించండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** టిడిపి పార్టీలో అనేక సంవత్సరాలుగా.. పనిచేస్తున్న నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని .. జిల్లా ఇన్చార్జి మంత్రి పీజీ భరత్ ను సోమవారం కర్నూల్ జిల్లాలోని ఆయన కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ మార్కెట్ మహేష్, శిరిశాల రాంబాబు సోమవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ... 2019 లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి



ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి రాక్షస పాలనను తట్టుకొని నాలుగు సంవత్సరాల పాటు అనంతపురం నగరంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాం... ఎన్నో కేసులు బనాయించినా వెన్ను చూపకుండా పార్టీ గెలుపుకై పనిచేసిన తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు యశ్వంత్ రాయల్,రుద్రంపేట పంచాయతీ ప్రధాన కార్యదర్శి వడ్డే మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కార్తీకమాసం చివరి సోమవారం, త్రయోదశి సందర్భంగా హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో బసవేశ్వరునికి పంచామృతాభిషేకం, విశేషాలంకరణ చేసినట్లు ఆలయ ధర్మకర్త, కార్పొరేటర్ శేఖర్ బాబు తెలిపారు. - అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

# రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-వైకాపా జాకీ ని తరిమేస్తే - తెదేపా రెమాండ్స్ కంపెనీని తీసుకొచ్చింది

-ఎమ్మెల్యే పరిటాల సునీత , పరిటాల శ్రీరామ్

-ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ,కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పరిటాల సునీత , తెదేపా ధర్మవరం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు . నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో జాకీ స్థానంలో 497 కోట్లతో ప్రముఖ రెమాండ్స్ వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడంతో సోమవారం ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వ నాయకులకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ముందుగా మండల తెదేపా నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ కు గజమాలతో స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాడు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగింది. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో తోపు అతని సోదరుల వసూళ్ల ప్రయత్నం కారణంగా.. జాకీ పరిశ్రమ రాప్తాడును వదిలి వెళ్ళిపోయింది. తిరిగి




తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదే కంపెనీ లేక ఇతర కంపెనీలను తీసుకొస్తానని, ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానం మేరకు ఈరోజు అదే స్థలంలో ప్రముఖ వస్త్ర కంపెనీ రేమండ్ పరిశ్రమను 497 కోట్లు పెట్టుబడితో 4వేల మందికి ఉపాధి కల్పించే విధంగా పెట్టుబడులు పెట్టడం జరిగింది. రాప్తాడు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన చంద్రబాబు నాయుడు కి ఎన్.డి.ఏ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇందులో భాగంగానే ప్రధాని మోదీజీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు ఈరోజు రాప్తాడు సమీపంలో, గతంలో జాకీ పరిశ్రమకు, ప్రస్తుతం రేమాండ్స్ పరిశ్రమకు కేటాయించిన స్థలంలో పాలాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళి , మండల కన్వీనర్ పంపు కొండప్ప , సర్పంచులు తిరుపాల్ , సీనయ్య, ఉజ్జినప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కృష్ణ , గంగలకుంట రమణ , మరోరు గోపాల్ , గుజ్జల నారాయణస్వామి, సాకే నారాయణస్వామి, స్వర్ణక్క ,క్లస్టర్ నారాయణస్వామి, రాము , ఇంద్ర, కొండప్ప సాకే జయరాముడు, ప్రతాప్, డిష్ నారాయణస్వామి, బీరన్న తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు పాల్గొన్నారు.

## బసవ తారక క్యాన్సర్ ఆస్పత్రి కి రూ.2 లక్షల విరాళం



**హిందూపురం మేజర్ న్యూస్:** - ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన క్యాంప్ కార్యాలయం వద్ద హైదరాబాద్ బసవతారక క్యాన్సర్ ఆస్పత్రికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు సోమవారం రూ.2 లక్షల చెక్కును విరాళంగా హిందూపురం ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు భూపాలం లక్ష్మీనారాయణ అందజేశారు. ఎంతోమంది పేదలకు బసవ తారక క్యాన్సర్ ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దుతున్న ఆసుపత్రికి తమ వంతు సహాయం చేయాలన్న ఉద్దేశంతో భూపాలం లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ఎంతో దృఢ సంకల్పంతో ఆసుపత్రి చైర్మన్ అయినటువంటి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు రూ. 2 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప ఆలయంలో మండల పూజలు ప్రారంభం

**41 రోజులపాటు అన్నదాన కార్యక్రమం**

**మీడియాకు వెల్లడించిన తాత్కాలిక అధ్యక్షులు గజేంద్ర మోహన్**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురం పాతూరు చెరువు కట్టపై వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక.. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మండల పూజలు సోమవారం నుంచి ప్రారంభించామని, అలాగే నేటి నుంచి 41 రోజులపాటు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ సాయి అయ్యప్ప సేవ సమాజం తాత్కాలిక అధ్యక్షులు గజేంద్రమోహన్ తెలిపారు. సోమవారం చెరువుకట్ట అయ్యప్ప దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభం అనంతరం మీడియాతో గజేంద్రమోహన్ మాట్లాడారు. సోమవారం నుంచి 41 రోజులపాటు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం శ్రీ సాయి అయ్యప్ప సేవా సమాజం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. అలాగే డిసెంబర్ 5వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలను శబరిమల ప్రధాన మంత్రి బ్రహ్మశ్రీ కంఠరారు రాజీవ్ తంత్రి, ఆయన శిష్య బృందంచే నిర్వహిస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాలలో అయ్యప్ప భక్తులు విరివిగా పాల్గొని అయ్యప్ప స్వామి కృపనకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



కార్తీకమాసం నాలుగవ సోమవారం సందర్భంగా అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో జరిగిన కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న భక్తాదులు. - అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

# ఆదుకుంటారా... ఆత్మహత్య చేసుకోమంటారా!!

## తహసిల్దార్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన రైతులు



**నార్పల మేజర్ న్యూస్:** భూమి విషయములో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని మనోవేదన చెందిన ఇద్దరు రైతులు కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి దంపతులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు ప్రభుత్వ రంగాల అధికారులు ఉండగానే సాక్షాత్తు తహసిల్దార్ ముందరే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పాత్రికేయులు సిపిఐ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు వారిని అడ్డుకున్నారు. వివరాలలోకి వెళితే పి కృష్ణారెడ్డి అను వ్యక్తి నార్పల మండల కేంద్రంలో గత 30 సంవత్సరముల నుంచి చనిపోయిన వారిని స్మశానం వద్దకు తీసుకు వెళ్లడానికి ఉచిత వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి తానే డ్రైవర్ గా ఉంటూ సేవలు చేసేవారు. ఇందుకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం 2012 వ సంవత్సరంలో పులసల నూతల గ్రామ పరిధిలోని సర్వే నంబరు 781-1 నందున్న మూడు ఎకరాల మెట్ట భూమిని తమ భార్య పి లక్ష్మి దేవి పేరుమీద డీ పట్టా ఇచ్చారని బాధితులు తెలిపారు. ఈ భూమికి పట్టాదారు పాసుపుస్తకం కూడా రెవెన్యూ శాఖ వారు మంజూరు చేశారని, ఈ క్రాఫ్ట్ ఇన్సూరెన్స్, రైతు భరోసా డబ్బులు తమ భార్య బ్యాంకు ఖాతాలోనికి ప్రభుత్వం జమ చేసిందని కూడా తెలిపారు. అయితే తమ భూమికి ప్రక్కన ఉన్న ప్రత్యర్థికి ఏ ఆధారము లేని వ్యక్తి ఇచ్చిన అర్జీతోనే ఆర్డీవో కోర్టులో కేసు వేసారన్నారు. దీనిని ఆధారంగా చేసుకున్న ప్రత్యర్థి ప్రభుత్వము మంజూరు చేసిన భూమి తమదని, ఈ భూమిలో మీకు ఏమీ హక్కు లేదని దౌర్జన్యపూరితంగా తమపై దాడులకు దిగారని బాధితులు వాపోయారు. ఇదే విషయముపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు పలుమార్లు ఫిర్యాదులు చేసిన తమకు న్యాయం జరగలేదని, అలాగే స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి రెవెన్యూ అధికారులతో భూమి సమస్య గురించి చెప్పినా కూడా తమ గోడు వినలేదని కన్నీటి పర్యంతమయ్యారు. తాము సేవ చేసినందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని తిరిగి ప్రభుత్వమే లాగేసుకోవడం ఏమిటని బాధితులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అంతేకాకుండా తమకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమిని ప్రస్తుతం తమ భార్య పేరు మీద లేకుండా ఆన్లైన్లో హోల్డ్ లో ఉంచడమేంటని తహసిల్దారుని బాధితులు ప్రశ్నించగా, ప్రతిస్పందనగా తహసీల్దార్ తాము కేవలం ఆర్డీవో ఆదేశాలు మాత్రమే పాటించామని, బాధితుని ఫిర్యాదు మేరకు ఈ భూమి గురించి తమ సిబ్బంది ద్వారా విచారణ చేపిస్తామని, ఇందులో సదరు బాధితులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తమకు రెవిన్యూ అధికారులు తమ భూమిని తాముకు వచ్చేలా చేయని పక్షంలో మాకు ఆత్మహత్యలే శరణ్యమని బాధిత రైతులు వాపోయారు. ఇదే విషయంపై తహసిల్దార్ అరుణ కుమారి వివరణ కోరగా కృష్ణారెడ్డి దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన మూడు ఎకరాల భూమి ఎవరి పేరు మీద ప్రస్తుతం లేదని, ఆ భూమి సమస్యను జాయింట్ కలెక్టర్ మరియు ఆర్డీవో కోర్టు పరిధిలో ఉందని, తమ పరిధిలో లేదనటం గమనార్హం. సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, మండల సహాయ కార్యదర్శి సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మీనుగ రామాంజనేయులు, వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభుదాస్ బాధితుల పక్షాన తహసిల్దార్ తో చర్చించారు.




# అయ్యప్ప దేవాలయానికి స్థలాన్ని కేటాయించండి..

**నార్పల మేజర్ న్యూస్:** మండల కేంద్ర పరిధిలోని చాములూరు గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని సోమవారం తహసిల్దార్ కే అరుణ కుమారికి గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. చాములూరు గ్రామంలోని సచివాలయం ప్రక్కన సర్వే నంబర్ 55 నందు ఐదు సెంట్ల స్థలం ఖాళీగా ఉన్నందున ఆ ఖాళీ స్థలము యందు అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణమును చేపట్టుట కొరకు స్థలాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు తహసిల్దారుని కోరారు. స్పందించిన తహసిల్దారు తమ సిబ్బంది ద్వారా స్థల పరిశీలన చేపిస్తానని తెలిపారు.



## సబ్సిడీతో ఉలవలు పంపిణీ

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలో తొమ్మిది గ్రామ పంచాయతీల్లో వ్యవసాయ రైతులకు ఉలవలు ఏవో వెంకట రమణాచారి ఆధ్వ ర్యంలో సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు సకాలంలో చిరుధాన్యాలు పంపిణీ చేస్తే రైతుకు ఎంతో ఉపయోగ ఉంటుందని, అధిక దిగుబడి లాభాలు పొందుతారని, అధిక దిగుబడి వస్తాయని, రైతు పెట్టుబడి కింద తక్కువ ఖర్చుతో ఉలవలు సాగు చేసుకోవచ్చని, కూటమి ప్రభుత్వంలో భాగంగా పంట పెట్టుకుని సాగు చేసుకోవడానికి సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా సంవత్సరానికి రూ. 20,000 చొప్పున మూడు విడతల్లో రైతుకు రైతు అన్నదాత సుఖీభవ అందిస్తారని పెట్టుబడి సాయం కింద కోటి ప్రభుత్వం సహాయ సహకారాలు చేస్తూ రైతును మెరుగుపరిచే విధంగా రైతు దేశానికి వెన్నెముకని రైతు లేనిది రాజ్యం లేదని రైతు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కోసం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చిరుధాన్యాలు భాగంగా ఉలవలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు మేకల శ్రీనివాసులు, సురేంద ర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు కసెట్టి వేమనారాయణ, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సత్యసాయిబాబా చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఆపై కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాత్రికేయులకు సన్మానించారు. ఇలాంటి లాభాపేక్ష లేకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ..ప్రజలకు, ప్రభుత్వం కు వారిదిగా ఉంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## పుస్తకం విలువ- గ్రంథాలయాలపై అవగాహన సదస్సు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు తాడిపత్రి శాఖా గ్రంథాలయాధికారి బి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో గ్రంథాలయం నందు పుస్తకం విలువ - గ్రంథాలయాలపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో - ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాట తో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి అన్నారు. పుస్తక ము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని , నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం అని అన్నారు. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపేసాధనమే పుస్తకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ లెక్చరర్ శివశంకర్ ఫిజిక్స్ లెక్చరర్ రవిశంకర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# సోషలిజమే అసలైన ప్రత్యామ్నాయం

### రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** అసలైన అభివృద్ధి కీ కార్మికులు, కర్షకులనీ వారి మనుగడకు సోష లిజమే అసలైన ప్రత్యా మ్నాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. రష్యాలో దున్నేవానికే భూమి, పరిశ్రమలపై కార్మికు లకు హక్కు, విద్య, వైద్యం, ఉద్యోగాల కల్పన, ఆహారభద్రత సైతం సోషలిస్టు ప్రభుత్వం బాధ్యతగా అందించిందన్నారు. కమ్యూనిస్టులకు 'పాలన' చేయడం రాదని ఎద్దేవా చేసిన పెట్టుబడిదారులు ముక్కున వేలేసుకు నేలా అందరికీ ఉపాధి కల్పించి 1934లో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మూసివే సేలా పాలన సాగిం చిందని వివరించారు. ఆక్టోబర్ విప్లవ వార్సికోత్సవం- విశిష్టత అంశంపై సోమవారం శ్రీ క్రిష్ణ ఫంక్షన్ హాల్ లో జిల్లా సదస్సు నిర్వహిం చారు. ఈసందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వన్ విజన్.. వన్ డైరెక్షన్.. అన్నదే తమ ప్రభుత్వ విధానమని, దానికి అనుగుణంగాఅధికార యంత్రాంగం పనిచేయాలనిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పడం పూర్తిగా అసంబద్ధమని, పెట్టు బడిదారీ వ్యవస్థలో 'వన్ డైరెక్షన్' పని చేయదని అన్నారు. సీఎంచంద్రబాబునాయుడు విజన్ కంటే ముందే పుచ్చలపల్లి సుందరయ్య 1946లో దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే 'విశా లాంధ్రలో ప్రజారాజ్యం' పేరుతో విజన్‌ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. 'శక్తి కొద్ది పని.. పనిని బట్టి ఫలితం' సోషలిస్ట్ వ్యవస్థ నినాదమ న్నారు. అమెరికాలో 63 శాతం యువత సోషలిస్టు ఆలోచనల వైపు మొగ్గుచూపు తున్నారని, ఇది శుభపరిణామమన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుతో లక్షా 60 వేల మందికి ఉద్యోగా లిస్తామని విద్యాశాఖ మంత్రి అబద్ధాలు చెబుతున్నారని, వాస్తవానికి పదివేల మందికి కూడా ఉద్యోగాలు రావ న్నారు. సోషలిజం ఔన్నత్యం




సామ్రాజ్యవాదుల దోపిడీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూ పాల్ మాట్లాడుతూ అన్ని సమస్యలకు సోషలిజమే పరిష్కా రమని, మహెూత్తర మైన అక్టోబర్ విప్లవం ప్రపంచ గమనాన్ని మార్చివేసిందని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి కోనేరు సర్కిల్ వరకు భారీ ప్రదర్శన జరిగింది. ఎర్ర షర్టులు, ఎర్ర చీరలు ధరించి కార్మికులు పాల్గొ న్నారు. దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం లేని సమా జాన్ని సాధించడం కోసం, సోషలిజం స్థాపనకు ప్రతి ఒక్కరూ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబుళు ,జిల్లా కార్యదర్శి సి.రామక్రిష్ణ, కమిటీ సభ్యులు దిల్షాద్ ,జడ్పీ శ్రీనివాసులు, జి యల్ నరసింహులు, ఎన్.లక్ష్మీనారాయణ, జంగాలపల్లి పెద్దన్న, ఎ. హరి, జగన్,ఫిరంగి ప్రవీణ్ కుమార్, నాయకులు, సాంబశివ, రామ్మోహన్ ,బాబ్జాన్, సుధాకర్ రెడ్డి ముస్తాక్ అంజి, ముత్యాలు, ఈ .బాబా, పైపల్లి గంగాధర, ముదిగుబ్బ పెద్దన్న, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున లతో పాటు వివిధ ప్రాంతాల్లో నుంచి పాల్గొన్నా నాయకులు, కార్యక ర్తలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కుష్ఠ వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలి

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 17 :** - జిల్లాలో కుష్ఠ వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, కుష్ఠ వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని జిల్లా లెప్రసి ఎయిడ్స్ %డ% టిబి అధికారి డా.బి.జయలక్ష్మి ఆశాలు, ఏఎన్ఎంలకు సూచించారు. నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్, ఇందిరాగాంధీ నగర్ పరిధిలో సోమవారం హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించగా, ఈ సర్వే ఎక్కువ కుష్ఠ అనుమానిత కేసులను తీసుకురావాలన్నారు. గుర్తించిన అనుమానిత కేసులను మెడికల్ ఆఫీస్ ద్వారా పరీక్షలు చేయించి నిర్ధారణ అయినా తరువాత ఎండిటి చికిత్స ప్రారంభించాలన్నారు. ఏ ఇంట్లో అయితే కుష్ఠ కేసు నిర్ధారణ అయిందో ఆ ఇంటి కుటుంబ సభ్యులకు సింగిల్ డోస్ రిఫామైసిన్ (%=అజూఖఎఎఆఅవ%) ఇవ్వాలని తెలియజేశారు. జిల్లాలో నవంబర్ 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు 14 రోజులు పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది



ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలని టిబి అధికారి సూచించారు. సర్వేలో వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్ఠ వ్యాధి లక్షణాలను ప్రాథమిక ప్రాథమిక దశలోనే గుర్తించి ఎండిటి చికిత్స అందిస్తే అంగవైకాల్యం రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ నాయుడు, పారా మెడికల్ అధికారి నాగన్న, డిపిఎంఓ తిప్పేస్వామి, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ రెవెన్యూ అధికారుల నూతన కమిటీ ఎంపిక

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం గ్రామ రెవెన్యూ అధికారుల నూతన కమిటీని సోమవారం ఎంపిక చేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు తెలిపారు. మండల నూతన కమిటీ అధ్యక్షులుగా డి. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా శారదా బాయి, కార్యదర్శిగా డి. గంగాద్రి, కోశాధికారిగా జె. సోమశేఖర్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.సంజీవులు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. నూతన కమిటీ ఎంపిక చేసిన నాయకులు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై నిరంతరం కృషి చేయనున్నట్లు అయినట్లు తెలిపారు. తమపై ఎంతో నమ్మకంతో ఈ పదవులకు ఎంపిక చేసిన సహ ఉద్యో గులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజాకవి రచయిత డాక్టర్ అందెశ్రీ మరణానికి ఘన నివాళులు

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 17:** ప్రజాకవి రచయిత డాక్టర్ అందెశ్రీ మాయమైపోతున్నాడమ్మ మనిషన్నవాడు మచ్చుకైనా లేదు చూడు మానవత్వం వున్నవాడు అంటూ తెలుగు ప్రజానీకానికి గొప్ప సాహిత్యన్నీ అందించిన మహా మనవతావది అందెశ్రీ. జోహార్ జోహార్ అందెశ్రీ జోహార్లు అని నినాదాలతో నివాళులు అర్పించిన సామాజిక వేత్త శివకుమార్ యనమల, దళిత నాయకులు నారాయణ మాట్లాడుతూ అందెశ్రీ సామాజిక పోరాటం గురించి వివరించారు. వారు మాట్లాడుతూ తెలుగు సాహితీ చరిత్రలో మరుపురాని శిఖరం లాంటి వ్యక్తి అందెశ్రీ మారుమూల ప్రాంతంలో జన్మించి ఒక శ్రామికుడుగా, ఒక కాపరిగా, తాపీగా, కార్మికుడిగా ఉంటూ ప్రజలకు ఎంతో విలువతో కూడిన సాహిత్యాన్ని అందించిన మహెూన్నత వ్యక్తి అని శివకుమార్ యనమల కొనియాడారు. ఎన్నో సినిమాల్లో ఆయన పాటలు రాశారు, జానపద సాహిత్యాన్ని అందించారని వారు పేర్కొన్నారు. 1961 జులై 18 నాడు రెబర్తి గ్రామం మద్దూరు మండలం సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రం నందు ఆయన దళిత జాతిలో పుట్టి తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించినందుకుగాను సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ నందు 2025 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయనకు కోటి రూపాయల



నగదును అందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నగదును బహుమతిగా అందించి గౌరవాన్ని ఇచ్చారని తెలిపారు. 2025 నవంబర్ 10వ తేదీన ఆయన తుది శ్వాస అందులో భాగంగానే ఆయనకు అమరాపురం మండలం దళిత నాయకుల తరపున ఘన నివాళులు అందిస్తున్నట్లు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ కేంకేర సిద్దేష్, ఉప్పారపల్లి సిద్దేష్ లు కూడా ప్రజాకవి అందెశ్రీ గురించి కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో దళిత నాయకులు కేంచప్ప, వీరాపురం సురేష్, ఉప్పారపల్లి శివన్న ,పాత్రికేయులు తిమ్మప్ప, చంద్రప్ప, నడలుడెం నరసింహమూర్తి, స్మృతివనం నాయకులు మూర్తి, మద్దనకుంటా మారప్ప, ఉదుగురు కిష్టప్ప, వీరాపురం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## డి ఎచ్ పి ఎస్ అద్వర్యంలో వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి ఏ నారాయణప్ప కు సన్మానం

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 17:** మండలకేంద్రంలో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఏ. నారాయణప్పని డి హెచ్ డి ఎస్ నాయకులు స్నేహ పూర్వకంగా కలుసుకొని సోమవారం ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మార్ హనుమంతు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణప్ప మాట్లాడుతూ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దళిత గ్రామాల్లో పార్టీలకతీతంగా వున్న సమస్యలను పరిష్కరించుటకు శాయశక్తుల కృషి చేస్తానని మరియు ఎస్సీ ఎస్టీ ల కోసం ఎల్లవేళలా అండగా ఉంటానని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, నరసింహమూర్తి, మల్లికార్జున్, గురుమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపల్లి బస్టాండ్‌లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

### ప్రతిరోజు ప్రమాదాల్లో చిక్కుకుంటున్న విద్యార్థులు

**గుడిబండ, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి విద్యార్థులు, ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. రాళ్లపల్లి గ్రామపంచాయతీ ప్రధాన కూడలిలో ప్రతిరోజు వందలాది మంది విద్యార్థులు, వ్యాపారస్తులు వివిధ పనుల నిమిత్తం హిందూపురం, పుట్టపర్తి ,గోరంట్ల, కదిరి,పెనుగొండ ప్రాంతాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని సిర, చిత్రదుర్గ చల్లికర తదితర ప్రాంతాలకు వివిధ పనుల నిమిత్తం వ్యాపారం నిమిత్తం అనేకమంది ప్రజలు వ్యాపారులు వెళుతుంటారు. ఇటువంటి సందర్భంలో అనేకమంది ప్రజలు వ్యాపారులు. ప్రధాన రహదారి అయిన రాళ్లపల్లి గ్రామంలో వచ్చి పోతూ ఉంటారు నాలుగు కూడలి రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## కూడేరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురంలోని కలెక్టర్ గారి కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు మాట్లాడుతూ కూడేరు మండలం నుండి మరుట్ల, కమ్మూరు,జల్లిపల్లి, కొర్రకోడు, కరుట్లపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి రోజూ అనంతపురం జిల్లా కేంద్రానికి ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించుటకు రాకపోకలు కొనసాగించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఉదయాన్నే విద్యార్థులు టిఫిన్ కూడా చేయకుండా పల్లెల్లో బయలుదేరి కూడేరుకు చేరుకోవాల్సి వస్తుంది. అక్కడి నుండి అనంతపురం రావడానికి బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుందని అదేవిధంగా బస్సులు నిత్యం రద్దీగా ఉంటున్నా కూడా విద్యార్థులు బస్సులో నిలబడి,ఇరుక్కొని రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు ఆటో బస్సు చార్జీల ఆర్థిక భారం భరించలేక పల్లెటూర్ల నుండి విద్యార్థులు చదువు మధ్యలోనే మానేస్తున్నారని కావున ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే కూడేరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేందుకై చొరవ చూపాలని, పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయవలసిందిగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య గా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఈరలక్కప్పను కలిసిన జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బీడీ నరసింహారాజు



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 17:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్పను సోమవారం అమరాపురం మండలం హేమావతి గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ యువ నాయకుడు జిల్లా ఎస్సీ విభాగం కమిటీ కార్యవర్గ సభ్యులు బీడీ నరసింహమూర్తి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన గుడిబండ మండలం పలారం గ్రామంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బి.డి. నరసింహరాజు, హేమావతి, ఇతర పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధి, దళిత సంక్షేమం, గ్రామస్థాయి బలపేతం అంశాలపై ఈ సమావేశం చర్చకు వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ, "జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప నన్ను విశ్వసించి ఈ బాధ్యత అప్పగించారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామస్థాయిలో పార్టీ బలపేతానికి నిరంతర కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే, "దళిత వర్గాల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వేదికగా ఎస్సీ సెల్ పనిచేయాలి. కష్టకాలంలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రభుత్వ పథకాలు అందించడంలో సహకరించడం నా ప్రధాన లక్ష్యం. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి నా వంతు కృషి చేస్తాను అని నరసింహరాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప కు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఎంపీపీ ఈరన్న, కార్యక్రమంలో మాజీ టెంపుల్ చైర్మన్ గోవిందరాయ, నియోజకవర్గం ఐటి వింగ్ అధ్యక్షుడు చిత్తన్న, నరసింహారాజు, కో ఆప్షన్స్ సభ్యులు రసూల్ బాషా, వాలంటరీ తిప్పాయ, మొబైల్ రంగనాథ్, బేల్దారు రంగనాథ్, మంజన్న, మాజీ టెంపుల్ చైర్మన్ మంజునాథ్, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని ప్రైవేటు స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోండి

### మీడియా సమావేశంలో ఏఐవైఎఫ్ డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నిబంధనలకు నీళ్లొదిలి ఎలాంటి ఫిట్నెస్ లేకుండా ఇష్టారాజ్యంగా నడుపుతున్న ప్రైవేటు స్కూల్ బస్సులు, ప్రైవేటు ప్యాసెంజర్ బస్సులపై ఆర్టీఓ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టీఓ కార్యాలయాల ముందు ఆందోళన చేపట్టనున్నట్లు ఎంవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ అన్నారు. ఈమేరకు ఆయన స్థానిక సీపీఐ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల భద్రత ప్రాధాన్యతగా భావించి ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా కోశాధికారి నాగయ్య, శంకర్ గంగాధర్ , సురేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మండల అధికారులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** తెదేపా పార్టీ కన్వీనర్ గా కాదలూరు మోహన్ రెడ్డి ఇటీవల నియమితులైన విషయం విధితమే... ఈ నేపథ్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో మండల అభివృద్ధి అధికారి దాసనాయక్, డిప్యూటీ ఎంపీడీవో యోగానంద, పరిపాలన అధికారి బలరామారావు, ఆధ్వర్యంలో కన్వీనర్ మోహన్ రెడ్డిని పూలమాలతో శాలువతో ఘనంగా సత్కరించారు... ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, మండల ఇన్చార్జ్ ఇంజనీర్ సురేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఈసీ రామకృష్ణ, టైపిస్ట్ వరుణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 20న చింత ఫల సాయానికి బహిరంగ వేలం



**గుడిబండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ పరిధిలోని చింత ఫల సాయానికి సంబంధించి 2025-26 సంవత్సరానికి గాను బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయితీ అభివృద్ధి అధికారి ప్రకాష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ చింత ఫలం వేలం నవంబర్ 20, గురువారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ జి.బి. కరుణాకర్ అదేవిధంగా గుడిబండ ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమక్షంలో వేలం నిర్వహిస్తామన్నారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు రూ.2000/- డిపాజిట్ చెల్లించి హాజరుకావలసి ఉంటుందన్నారు. వేలం పాటపై 3% స్టాంప్ డ్యూటీ విధించబడుతుందన్నారు. గ్రామ పంచాయితీకి ఎలాంటి బకాయిలు లేని వారు మాత్రమే వేలంలో పాల్గొనాలన్నారు. వివరాల కోసం గ్రామ పంచాయితి కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## బాబోరి పాలనపై ప్రజల్లో అసంతృప్తి

### కోటి సంతకాల సేకరణలో మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అధికారం చేపట్టిన ఏడాదిన్నరలోపే చంద్రబాబోరి పాలన బాగోలేదని స్వయంగా ప్రజలే పేదవి విరుస్తున్నారని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని ఆవులదట్ల, రేకులకుంట, కదరంపల్లి గ్రామాల్లో మండల కన్వీనర్ రామాంజినేయులు, ఎంపీపీ విద్యావతి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కోటిసంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం చెబితే తల వేయిముక్కలవుతుందనే శాపం ఉంది కాబట్టే, చంద్రబాబు అబద్దాలు చెప్పి, ప్రజలను వంచించి గద్దెనెక్కుతాడని ఎద్దేవా చేశారు. గద్దెనెక్కాక ప్రజల నడ్డివిరిచి, కార్పొరేట్ సంస్థల పెద్దలకు అండగా నిలుస్తారని ఆరోపించారు. అందులో భాగంగానే పేదవిద్యార్థుల ఆశల సౌధం అయిన మెడికల్ విద్యను ప్రైవేటీకరణ చేసి, విద్యార్థుల కలలను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారని ధ్వజమెత్తారు. కావున ప్రజలు చంద్రబాబును మరొక్కసారి నమ్మవద్దని కోరారు. గత వైఎస్సార్సీపీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేశారన్నారు. వైఎస్ జగన్ హయాంలో తెచ్చిన మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేసే దిశగా చంద్రబాబు పావులు కదుపుతున్నాడని, అందులో భాగమే ప్రైవేటీకరణ అని తెలియజేశారు. అలాంటి మోసకారి చంద్రబాబుకు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే వైఎస్సార్సీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్ఈసీ సభ్యులు గౌని ఉపేంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ నాగరాజు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, ఎంపీపీ భర్త శివారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరుణ్ కుమార్, రేకులకుంట సర్పంచ్ ఎర్రిస్వామి రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ముక్కణ్ణ, లాలూస్వామి, నారాయణ నాయక్, ధర్మానాయక్, వెంకటేష్ నాయక్, జనార్ధన, , సొసైటీ మాజీ అధ్యక్షులు భీమన్న, మాజీ వైస్ ఎంపీపీ బాబులు, మాజీ సర్పంచ్ బొజ్జప్ప, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ ముక్కణ్ణ, శీన, నరసింహులు, గొల్లపల్లప్ప, ఆయతపల్లి రామకృష్ణారెడ్డి, జయణ్ణ, చదం గోవర్ధన, కెంచానపల్లి మురారి, కంకరబొజ్జి, మలకాపురం గోపాల్, నాగరాజు, జుంజురాంపల్లి రుద్రముని, బొమ్మక్కపల్లి శ్యాం, వీరాపురం ఎంపీటీసీ ఆంజనేయుల తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్‌కు ఘన స్వాగతం పలికిన జై భీమ్



**కదిరి, మేజర్ న్యూస్ :** అనంతపురం రీజినల్ ఆఫీస్ లో పని చేసి పదోన్నతి పై కదిరి డిపో కు విచ్చేసిన సూపర్డెంట్ రామాంజనేయులు కదిరి డిపో జై భీమ్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూలమాలతో, శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. డిపోలోని ఉద్యోగుల సమస్యల గురించి సూపరింటెండెంట్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ నాయకులు గంగాద్రి, గంగరాజు, ఎస్వీ నర్సు, నారాయణ స్వామి, బాల సుందర్, మల్లికార్జున, శేఖర్, మల్లేష్, గంగాద్రి, గంగరాజు, రమణప్ప, జి ఎన్ స్వామి, కుళ్లాయప్ప,తదితరులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాతాజీలకు వేతనాలు మంజూరు చేయాలి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కళాక్షేత్రం హరినామ సంకీర్తన మాతాజీలకు స్వామీజీలకు పీఠాధిపతులకు, సన్యాసులకు అర్చకులు, పూజారులకు వేతనాలు మంజూరు చేయాలని కళాక్షేత్రం గురువు శంకరయ్య స్వామి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రం నుండి చలో తిరుపతి లో జరిగే కార్యక్రమం లో భాగంగా తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకముల మాల ధారణ గురువులు స్వామీజీలకు దేవాలయ పూజారులకు నెలకు పదివేల రూపాయలు వంతున గౌరవ వేతనం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాకుండా ఉన్నత అధికారులు మానవ దృక్పథంతో పనిచేసే ఆధ్యాత్మిక కార్యక్రమా లు హిందూధర్మ పరిరక్షణకు పాటుపడే గురువులకు గుర్తిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర య్య, గంగిరెడ్డి, ఆంజనేయులు, నాగేశ్వర, తిప్పయ్య, స్వామి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

### గౌకనపల్లి చెరువుకు నీరు అందించిన

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

### బీజేపీ నాయకులు షేక్ సమివుల్లా

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కంది కుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు గౌకనపల్లి చెరువులోకి హంద్రీనీవా కాలువ నీళ్లు చేరడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షా తిరేకాలు వ్యక్తం చేస్తు న్నారు. గౌకనపల్లి, టీ.ఎన్.పల్లి, దిన్నె మీదపల్లి, కొత్త గుట్టపల్లి, పి.కొత్తపల్లి గ్రామాలలో ఆనంద వాతావరణం నెల కొంది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కదిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమివుల్లా మాట్లాడుతూ "ఎన్నో ఏళ్లుగా ఎండి పోయిన చెరువులో ఇప్పుడు నీళ్లు చేరడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం చూడగానే గర్వంగా ఉందని, గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల పురోగతిలో ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడూ వెనుకడుగు వేయదని, ప్రజలకు అవసరమైన ప్రతి దాన్ని సమయానికి అందించడం మా కర్తవ్యంగా భావిస్తు న్నాం" అని, ప్రజల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే, ఈ పనిలో సహకరించిన ఎన్డీయే నాయకులు మరియు గ్రామ పెద్దలు జె. రామ గంగిరెడ్డి, జి. ఓబుల రెడ్డి (మాజీ విఏఒ), కె. మహేశ్వర్ రెడ్డి, ఏ. ప్రతాప్ రెడ్డి, పి. వేణు గోపాల్ రెడ్డి, ఏ. నర సింహారెడ్డి, ఇంద్రప్ర సాద్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, డి. మహేశ్వర్ రెడ్డి, జి. మల్లారెడ్డి, టీ. బయప్ప, సుబ్బరా యుడు, ఎం. షమి వుల్లా, సుబ్బారెడ్డి, ఎం. రామాంజులరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వేణు రెడ్డి, షబ్బీర్, సుబ్బయ్య, లోకేష్, ఖాజా, హైదరవలి, రవి, ప్రసాద్, హంద్రీ నీవా , ఇరిగేషన్ సిబ్బందికి సమీవుల్లా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదలకు అన్యాయం

### కూటమి ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమిస్తాం

### వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

### జేఎన్‌టీయూ సమీపంలో కోటి సంతకాల సేకరణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు కూడా అందే పరిస్థితి ఉండదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం జేఎన్‌టీయూ సమీపంలో అనంతపురం రూరల్ పంచాయతీ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంత వెంకటరామిరెడ్డి హాజరై సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఆలోచించిన నాయకులు డాక్టర్ వైఎస్ఆర్, వైఎస్ జగన్ మాత్రమేనని అన్నారు. వైఎస్ జగన్ విజన్ ఉన్న నాయకుడని.. 2019లో అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ మెడికల్ కళాశాలలు ఉండాలన్న లక్ష్యంతో 17 నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితులను అధిగమించి మూడేళ్లలోనే 7 కళాశాలలు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు మంచి స్పందన వస్తోందని చెప్పారు. అనంతపురంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండడం వల్లే దానికి అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వచ్చి నేడు స్పెషాలిటీ వైద్య సేవలు అందుతున్నాయని గుర్తు చేశారు. కార్పొరేట్ చేతుల్లోకి మెడికల్ కాలేజీలు వెళ్తే భవిష్యత్‌లో పేదలకు మెరుగైన వైద్యం అందే పరిస్థితి ఉండదన్నారు. ప్రజా స్పందనను గుర్తించి ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీపీపీ విధానంతో పేదలకు వైద్య సేవలు భారం

### నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 17:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానంతో పేదలకు వైద్య వైద్య సేవలు భారం అవుతాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. పీపీపీ విధానానికి వ్యతిరేకంగా నగరంలోని 18వ డివిజన్ పరిధిలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం కార్పొరేటర్ ముంతాజ్,జిల్లా గ్రీవిన్స్ సెల్ అధ్యక్షులు భాకే హాబీబుల్లా ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి పేదలకు వైద్య విద్యను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారన్నారు. అన్ని జిల్లాలలో ఒక్కొక్క మెడికల్ కాలేజీ నిర్మించి విద్యార్థులు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలోకి తీసుకువచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని,వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమంలో స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ క్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్, వైసీపీ నాయకులు దాదు,ఖాజా,నూర్ మహమ్మద్ , కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ చాలా బలంగా పని చేస్తుంది

### ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

### ఎస్టీ కమిషన్ ఛైర్మన్, సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

### విజయవాడలో జరిగిన ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో ఎస్టీ కులాల వారి హక్కులు, అభ్యున్నతి కోసం ఎస్టీ కమిషన్ బలంగా పని చేస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మల కళా క్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ ఛైర్మన్, ఇతర సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎస్టి కమిషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సొళ్ల బొజ్జి రెడ్డి, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటప్ప, ఇతర కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా జిల్లాకు చెందిన వెంకటప్పకు ఎస్టి కమిషన్ సభ్యుడిగా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నూతన కమిటీ సభ్యులు ఎస్టీలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నింటినీ అందించేందుకు కృషి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రధాన్యత ఇస్తుందన్నారు. ఎస్టీల్లో వెనుకబడిన వారి కోసం ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎస్టీలకు తన వంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సహజవనరుల దోపిడీకి అడ్డుకట్ట వేయండి

### బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో అడ్డూ అదుపులేకుండా అధికార పార్టీ నాయకులు చేస్తున్న సహజవనరుల దోపిడీకి సంబంధిత అధికారులు అడ్డుకట్ట వేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బొమ్మనహాళ్ లో హెచ్చెల్సీ కాలవ సమీపంలో జరుగుతున్న మట్టి దందాపై సోమవారం మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న సహజవననరుల దోపిడీపై మీడియాలో వార్తలు వస్తున్నా వార్తల గురించి పట్టించుకోవద్దని ముఖ్య నాయకుడే అక్రమార్కులకు ధైర్యం చెప్పి దందా చేయిస్తున్నట్లు ప్రజల ద్వారా సమాచారం వస్తోందన్నారు. మట్టి, ఇసుక, ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొట్టి క్వారీలు , క్రషర్ల నుండి ఇష్టారాజ్యంగా తరలిపోతున్న వైట్ స్టోన్, సోమలాపురం నుండి నిబంధనలకు పాతర వేసి తరలిస్తున్న ఇనుప ఖనిజం గురించి పలుమార్లు బహుజన్ సమాజ్ పార్టీ బట్టబయలు చేసినా, పిర్యాదులు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు కనీస చర్యలు తీసుకోకుండా అధికార పార్టీ ముఖ్య నాయకుడి సేవలో తరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కోట్లాది రూపాయలు ఆర్థిక సహాయం చేశారని బొమ్మనహాళ్ మండలానికి చెందిన ఓ నాయకుడికి బొమ్మనహాళ్ మండలంతో పాటు సోమలాపురం రైల్వే డంపింగ్ యార్డును దారాదత్తం చేశాడని ధ్వజమెత్తారు. టీడీపీ నాయకులు ఏమి చేసినా వెనకేసుకువచ్చే మీడియా కూడా బొమ్మనహాళ్ లో చెలరేగుతున్న మట్టిదందా అక్రమార్కులపై వార్తలు రాసి ఎండగట్టే స్థాయికి వచ్చారంటే దందా ఏ రీతిలో జరుగుతుందో నియోజకవర్గ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలకు ఉపక్రమించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఎస్పీ నేరుగా రంగంలోకి దిగి విచ్చలవిడి దోపిడీని అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదే దోపిడీపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి కూడా సోమవారం మీడియాతో విమర్శల వర్షం కురిపించారు.

## అద్దె హాస్టళ్లలో విద్యార్థులు...

# ఇబ్బందులు పడుతున్నారు

**-సొంత స్థలాల్లో నూతన హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి**

**-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటి కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకుల విజ్ఞప్తి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని సొంత స్థలాల్లో నిరుపయోగంగా...శిథిలావస్థలో ఉన్న భవనాలను.. కూలివ్చేసి...ఆ స్థానంలో నూతన హాస్టల్ భవనాలను నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిచిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటి కలెక్టర్ మల్లికార్జునరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ అనంత నగర నడిబొడ్డులో సాంఘిక శాఖ పరిధిలోని రెండు బాలురు వసతిగృహాలు.. గత ఎనిమిది సంవత్సరాల నుండి.. నిరుపయోగంగా శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయన్నారు. అధికారులు..పాడుపడిన హాస్టల్స్‌ను సందర్శించి.. నూతన భవనాల నిర్మాణాల కోసం ఉన్నతాధికారులను. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి.. చొరవ చూపడంలో హాస్టల్స్‌ను.. పట్టించుకోకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు. హౌసింగ్ బోర్డులోని ప్రస్తుత అద్దె భవనంలో నడుపుతున్న కళాశాల హాస్టల్ నుండి... విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల, ఐటీఐ, ఎస్ఎస్‌బిఎన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లాలంటే.. కళాశాలలకు దాదాపు 7 నుండి 8 కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ వెళ్లుతున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఉన్న కళాశాల అద్దె హాస్టల్ భవనం కూడా ..పాతపబడి..ఇరుకు గదులల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆద్దిమూర్తి నగర్, పెన్నార్ భవన్ వెనుక వైపు నిరుపయోగంగా ..మారిన సాంఘిక సంక్షేమ హాస్టళ్ల స్థానంలో... కూటమి ప్రభుత్వం నూతన హాస్టళ్లను నిర్మిస్తే...విద్యార్థులకు కళాశాలలకు అనుకూలంగాను.. ప్రభుత్వానికి అద్దె భారం తగ్గుతుందని, ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి త్రిలోక్ , సహాయ కార్యదర్శి సాయి ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయి బిల్లులు

# లబ్ధిదారుల ఖాతాకు జమ చేయాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** 2017 - 18 కి సంబంధించి రూ.33,98,548లు చొప్పున పలు రకాల బకాయి బిల్లులు ప్రభుత్వం నెల రోజుల క్రితమే వెల్డర్ ఖాతాలోకి జమ చేసిందని, కానీ కస్టమర్ల ఖాతాకు జమ చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ ఆరోపించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సంబంధిత వినతి పత్రాన్ని ఎంపీడీవో రవి ప్రసాద్ కు వారు అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ మండలంలో ఉద్యాన పంటలకు సంబంధించిన రైతులకు డిఆర్డిఏ నుంచి రూ.6,63,868 జమ కావాల్సి ఉందన్నారు. అదేవిధంగా హౌసింగ్, పారం పాండ్స్ రూ.37,134లు ఇన్ యూజువల్ రిటర్న్స్ సంబంధించి రూ.63,392లు, నర్సీలీలకు సంబంధించి రూ.3,280లు రైతుల ఖాతాలకు జమ కావలసి ఉందన్నారు. గ్రామాలలో డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, కల్వర్టులకు, గోకులం షెడ్లకు కలిపి రూ.15,96,744లు అన్నింటికి కలిపి రూ.33,98 548 లక్షలను ప్రభుత్వం నెల క్రితమే వెల్డర్ అకౌంటులకు జమ చేసినట్లు గుర్తు చేశారు. వెల్డర్ ఖాతా నుంచి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయలేదని, తక్షణమే బకాయిలను రైతులు, లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను సిపిఎం నాయకులు కోరారు. సమస్య పరిష్కారం కోసం గత గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశామని, ఇంతవరకు అధికారులు స్పందించలేదని, తక్షణమే పెండింగ్ బకాయిలను లబ్ధిదారుల ఖాతాకు జమ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ కోరారు.

# గ్రంథాలయాలు ఆధునిక సమాచార కేంద్రాలు

**గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు ఆధునిక సమాచార కేంద్రాలని, విద్యార్థులు నిత్యం గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకుని అందులో ఉన్న పుస్తకాలను చదివి తమ విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలని గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి, హెచ్ఎం రాజేశ్వరి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత, నేటి సమాజంలో వాటి పాత్ర గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజేశ్వరి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని తెలిపారు. ప్రతిరోజు ఒక గంట సమయాన్ని గ్రంథాలయంలో గడిపే విధంగా విద్యార్థులు తమ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు ఆధునిక సమాచార కేంద్రాలని, బయట ఎక్కడా అందుబాటులో లేని ప్రతి సమాచారం గ్రంథాలయంలో తెలుసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఇక్కడ చదువుకున్న ప్రతి అంశం గ్రూప్ 2, ఐఏఎస్ , ఐపీఎస్ ఇతరత్రా పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని గుర్తు చేశారు. విద్యార్థులు ఇక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి తమ జ్ఞానాన్ని పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన దిన పత్రికలు, కాంపిటేషన్ మ్యాగజైన్స్, పక్ష పత్రికలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయభాస్కర్, సుజాత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కవుల చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించిన గ్రంథాలయ అధికారి మల్లికార్జున



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగ సోమవారం కణేకల్ శాఖ గ్రంథాలయంలో కవుల గురించి విద్యార్థులకు తెలుపుతూ అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు ఇనాయతుళ్ళ మరియు ధర్మరాజు విచ్చేసారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో ఇనాయతుళ్ళ మాట్లాడుతూ తెలుగు ప్రాచీన కవులు నన్నయ్య, తిక్కన, పోతన వంటివారు కాగా, ఆధునిక కవులలో జాషువా, శ్రీశ్రీ వంటివారు ఉన్నారని, ఒక్కో కవికి ఒక్కో విభిన్న రచన శైలి ఉంటుందని తెలియజేశారు. కావిత్రయం శ్రీ నన్నయ, తిక్కన్న, మరియు ఎర్రప్రగడ సంస్కృత మహాభారతమును తెలుగులోకి అనువదిస్తే, పోతన శ్రీమద్ భాగవతమును తెలుగులోకి అనువదించారని తెలియజేసారు. అలాగే ఆధునిక కవులలో గుర్రం జాషువా, శ్రీ శ్రీ మొదలగు వారు ప్రసిద్ధులు అని తెలియజేసారు. ప్రతి ఒక్క విద్యార్థి తెలుగు కవిత్వం మీద సాహిత్యం మీద మక్కువ పెంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి మల్లికార్జున, ఉపాధ్యాయులు ఇనాయతుళ్ళ ధర్మరాజు గ్రంథాలయ పాఠకులు నాగరాజు శ్రీవాలి, శీనా విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.